
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సంగారెడ్డి
20
శుక్రవారం 11 ఆగస్టు 2017



కమనీయం.. శ్రీహరి కళ్యాణం

టీటీడీ ఆధ్వర్యంలో జోగిపేటలో నిర్వహణ

భారీగా హాజరైన భక్తజనం

మార్మోగిన ఏడుకొండలవాడి నామస్మరణ



జోగిపేటలో టీటీడీ ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

20

డబుల్‌తో పాటు ఇందిరమ్మ



కంగ్టి మండలం ముకుల్‌తండాలో అసంపూర్తిగా నిలిచిన ఇందిరమ్మ ఇల్లు



ఇందిరమ్మ ఇల్లు (ఫైల్)

ఒక వైపు డబుల్ బెడ్‌రూం ఇళ్లకు ప్రాధాన్య మిస్తున్న టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇదివరకే మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కూడా పూర్తి చేయించాలని నిర్ణయించింది. జిల్లాలో 87,729 ఇళ్ల నిర్మాణాల కోసం రూ.335.62 కోట్లను ఖర్చు చేశారు. ఈ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. ఇళ్ల నిర్మాణస్థాయిపై లబ్ధిదారుల వివరాలతో కూడిన నివేదిక ఇవ్వాల్సిందిగా తహసీల్దార్లను సర్కారు ఆదేశించింది. దీని ఆధారంగా బిల్లులను బ్యాంక్ ఖాతాలలో జమ చేయనున్నారు.

5

- నిర్మాణంలో 21,393 ఇళ్లు
- బిల్లుల చెల్లింపునకు తహసీల్దార్లతో ఆరా
- ఇప్పటికే రూ.335.62 కోట్ల వ్యయం
- లబ్ధిదారులు 1,09,122 మంది
- బకాయిల రద్దు జీవో విడుదలైతే లబ్ధిదారులకు ప్రయోజనం

నులిపురుగులను నివారిద్దాం

- ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలి: కలెక్టర్ మాణిక్కరాజ్

4



మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులకు మాత్రలు వేస్తున్న కలెక్టర్

బిల్లు వాచింది.. గుండె ఆగింది

రూ.90 వేల కరెంటు బిల్లు రావడంతో గుండెపోటుతో వ్యక్తి మృతి

5

రింగ్‌రోడ్డుపై ఘోర ప్రమాదం

- ఇద్దరు యువకులు మృతి
- కారును ఢీకొన్న గుర్తుతెలియని వాహనం
- నుజ్జునుజ్జయిన మృతదేహాలు
- కొల్లూరు సమీపంలో ఘటన

5



ప్రమాదానికి గురైన వాహనంలోనే మృతులు



పారిశ్రామికవాడ శాంతిభద్రతల
పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

• పటాన్‌చెరు డీఎస్పీ సీతారాం

పటాన్‌చెరు: కొత్తగా ఏర్పడిన కీలకమైన పటాన్‌చెరు పారిశ్రామిక వాడ పోలీసు సబ్‌డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని డీఎస్పీ సీతారాం తెలిపారు. పలు విషయాలపై ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడారు.

పటాన్‌చెరు డీఎస్పీగా మీరు రూపొందించుకున్న ప్రణాళిక ఏమిటి?

పటాన్‌చెరు డివిజన్‌కు మొదటి డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించా. ఇక్కడ గతంలో కన్నా ఎక్కువగా తనిఖీలు నిర్వహించడం, అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకుని ప్రశ్నించడం, పాతనేరస్తుల కదలికలపై కన్నేయడం తదితర చర్యలు తీసుకున్నాం. రాత్రివేళల్లో కాలనీలు, గ్రామాల్లో గస్తీని పెంచాం.

ట్రాఫిక్ భద్రత కోసం తీసుకున్న చర్యలు ఏమిటి?

జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను చక్కదిద్దాం. సిగ్నల్స్ ఏర్పాటు, రోడ్లను విస్తరించాలని జాతీయ రహదారుల అధికారులకు లేఖలు వ్రాశాం. జాతీయ రహదారిపై బీరంగూడా, పటాన్‌చెరు, ఇస్నాపూర్, ముత్తంగి, రుద్రారం గ్రామాల వద్ద ఎక్స్‌రోడ్లు, వైజంక్షన్‌లను మూసివేసి సింగిల్‌వేలను ఏర్పాటు చేయడం వల్ల ఎక్కడా ట్రాఫిక్ సమస్య తలెత్తడంలేదు.

ఈవ్‌టీజింగ్, అమ్మాయిల వేధింపులను ఎలా నియంత్రిస్తున్నారు?

ప్రత్యేక షీటీంలను ఏర్పాటు చేశాం. పలు ప్రాంతాల్లో మఫ్టీల్లో షీటీం సభ్యులు చురుకుగా పనిచేస్తున్నారు. ఈవ్‌టీజింగ్ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొంటున్న నాలుగు గ్యాంగ్‌లను అరెస్ట్ చేసి రిమాండ్ చేశాం. వేధింపులకు పాల్పడే వారిపై ధైర్యంగా మహిళలు పోలీసులకు ఫిర్యాదు చేయాలి.

దొంగతనాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

పటాన్‌చెరు, ఐడీఏ బొల్లారం పారిశ్రామిక వాడల్లో మూతపడిన పరిశ్రమలను తనిఖీలు నిర్వహిస్తున్నాం. అసాంఘిక శక్తులకు అడ్డాలుగా మారకుండా చర్యలు తీసుకుంటున్నాం.

భూతగాదాలు, ఆర్థికపరమైన నేరగాళ్లను ఎలా అదుపు చేస్తున్నారు?

కొందరు వ్యక్తులుగా ముఠాలుగా ఏర్పడి డబుల్ రిజిస్ట్రేషన్లు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటుంన్నాం.

కొత్త డివిజన్ పరిధిలో సిబ్బంది కొరత ఉందా?

సిబ్బంది కొరత కొంత ఉంది. కొత్తగా ఏర్పడిన అమీన్‌పూర్ స్టేషన్‌లో కార్యకలాపాలు సిబ్బంది కొరత వల్ల పూర్తి స్థాయిలో ప్రారంభంకాలేదు. మొన్నటి వరకు హత్నూర, జిన్నారం స్టేషన్లకు ఎస్‌ఐలు లేరు. ప్రస్తుతం పరిస్థితి మెరుగుపడుతోంది. కేవలం శాంతిభద్రతల పరిరక్షణనే కాకుండా సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నాం.

యువత అనుకుంటే ఏదైనా సాధించొచ్చు. నిరుద్యోగులకు అండగా నిలవొచ్చు. విద్యార్థుల్లో జ్ఞానం నింపొచ్చు. ఊరిలో సమస్యలు పరిష్కరించొచ్చు.. గ్రామంలో అందరూ కలిసి ఉండేలా ఐకమత్యాన్ని ఏర్పరచవొచ్చు. ఇవన్నీ చేయగల సత్తా యూత్‌కే ఉంటుంది. ఈ సిద్ధాంతాన్నే నమ్మింది తుర్కపల్లికి చెందిన స్నేహపూర్వక యువజన సంఘం. అదే బాటలో నడుస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. గ్రామంలో గ్రంథాలయం నెలకొల్పింది. ఊరి సమస్యలు తెలుసుకుని చేతనైనంత చేయూతనిస్తోంది.



యువజన సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు (ఫైల్)

'స్నేహపూర్వక' సాయం

• స్వచ్ఛంద సేవల్లో ఆదర్శం స్నేహ పూర్వక యువజన సంఘం
• దాతల సహకారంతో గ్రంథాలయం ఏర్పాటు

నారాయణఖేడ్ : ఒకరికి ఒకరు అండగా ఉంటే ఎంతటి అసాధ్యాన్ని అయినా సుసాధ్యం చేయవచ్చు. ఇందుకు నిదర్శనమే సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం తుర్కపల్లికి చెందిన స్నేహపూర్వక యువజన సంఘం సభ్యులు. తుర్కపల్లి గ్రామంలో అనేక మంది చదువుకున్న యువకులు ఉన్నారు. వారంతా పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి, చదువులో ప్రతిభ చాటడానికి సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులుపడుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన స్నేహ పూర్వక యువజన సంఘం సభ్యులు గ్రామంలో స్వచ్ఛందంగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పించారు. అనుకున్నదే తడువుగా గ్రామస్థుల సహకారంతో లైబ్రరీ ఏర్పాటు కోసం స్థలాన్ని కొనుగోలు చేశారు. అనంతరం ప్రముఖ వ్యక్తుల సహాయ సహకారాలతో మరో రూ. 50 వేలు వెచ్చించి పుస్తకాలను కొనుగోలు చేశారు. దాదాపు ఐదు సంవత్సరాల క్రితం అప్పటి జిల్లా విద్యాధికారి రమేశ్ ద్వారా గ్రంథాలయాన్ని ప్రారంభించారు. గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను సమకూర్చారు. అవన్నీ గ్రామంలోని చదువుకున్న యువకులకు ఎంతోగాను ఉపయోగపడుతున్నాయి. అంతేకాకుండా నాలుగు దిన పత్రికలను కూడా గ్రంథాలయంలో ఉంచుతుండడంతో రోజూ గ్రామస్థులు అక్కడికి వెళ్లి పత్రికలు చదువుతున్నారు. అందరికీ అవసరమయ్యే కొన్ని పుస్తకాలను కూడా ఉంచడంతో గ్రామస్థులంతా చదవడాన్ని అలవాటుగా మార్చుకున్నారు. యువజన సంఘం సభ్యులు గ్రామంలో మొక్కలు నాటడం, క్రీడా పోటీలు నిర్వహించడం, వివిధ ఉత్సవాల్లో పాల్గొనడం, తదితర కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. యువతకు భరోసానిస్తున్నారు. గ్రామస్థులందరి చేత అభిమానం చూరగొంటున్నారు.



తుర్కపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్న స్నేహపూర్వక యువజన సంఘం నాయకులు

అందరి సహకారంతోనే ఏర్పాటు



గ్రామంలోని అందరూ సహకరించడం వల్లే తమ యువజన సంఘం ద్వారా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశాం. గ్రంథాలయం ఏర్పాటుకు మాజీ సర్పంచ్ లక్ష్మయ్యతో పాటు అప్పటి జిల్లా విద్యాధికారి, అప్పటి డిప్యూటీ డీఈవో సంగ్ శెట్టిలు కూడా ప్రోత్సాహం అందించారు.

- ప్రవీణ్‌చారి, వ్యవస్థాపకుడు

చాలా ఆనందంగా ఉంది



గ్రామంలోని యువకులందరం కలసి ఏర్పాటు చేసిన గ్రంథాలయం నిరుద్యోగులకు ఉపయోగపడడం చాలా ఆనందంగా ఉంది. సభ్యులంతా సహాయ సహకారాలు అందించడం వల్ల గ్రంథాలయాన్ని చక్కగా నిర్వహించ గల్గుతున్నామన్నారు.

- జ్ఞానేశ్వర్, యువజన సంఘం సభ్యుడు

ప్రోత్సహిస్తే మరిన్ని చేపడతాం



గ్రామస్థులంతా గ్రంథాలయం ఏర్పాటుకు ప్రోత్సహించారు. అలాగే సామాజిక కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తే మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తాం. ఏ కార్యక్రమం చేపట్టిన అందరూ సహాయ సహకారాలు అందిస్తేనే లక్ష్యాన్ని చేరుకోగల్గుతాం.

- కిషన్, యువజన సంఘం సభ్యుడు

సెర్ప్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

• అంబాల భిక్షపతి, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు

ఉద్యోగపర్వం



ఐదు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి. సుప్రీం కోర్టు తీర్పు ఆధారంగా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి. ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వక పోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి. అర్హులైన సెర్ప్ ఉద్యోగులందరికీ పదోన్నతి కల్పించి వేతనం చెల్లించాలి. విధి నిర్వహణలో చనిపోయిన వారి కుటుంబ సభ్యుల కోసం కారుణ్య నియామకాలు చేపట్టాలి. స్త్రీనిధి బ్యాంకు నిర్వహణకు సెర్ప్ ఉద్యోగులను తీసుకోవాలి. ఎస్ఆర్‌ఎను హెచ్ఆర్‌ఎగా మార్చి డీఏ చెల్లించాలి. గ్రామ స్థాయిలో పని చేసే వీవోలకు వేతనాలకు బడ్జెట్ కేటాయించాలి. ప్రభుత్వమే ఉద్యోగులందరికీ ప్రీమియం చెల్లించి బీమా సౌకర్యం కల్పించాలి.

- హుస్నాబాద్

లోక కల్యాణానికే ఉమామహేశ్వరాలయం

• మహేశ్వర శర్మ, జ్యోతిర్వాస్తు విద్యా పీఠం సిద్ధాంతి

భక్తి



లోక కల్యాణానికే కైలాస ప్రస్తాన మహామేరు పంచముఖ ఉమా మహేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మిస్తున్నాం. ఈ ఆలయాన్ని సంగారెడ్డి మండలం ఫసవ్‌వాది గ్రామ సమీపంలో వేదపండితుల మంత్రోచ్చనల మధ్య నిర్మిస్తున్నాం. ఆలయ నిర్మాణంలో భక్తులను భాగస్వాములుగా చేసి ఒక్కొక్క భక్తుడు తమకు తోచిన విధంగా విరాళాలు అందజేసి ఆలయ నిర్మాణానికి ప్రత్యేక పూజలో పాల్గొనే విధంగా కార్యక్రమాలు సాగుతున్నాయి. భక్తుల అత్యంత పవిత్ర కార్యమైన ఆలయ నిర్మాణంలో సంకల్పబలంతో భక్తి శ్రద్ధలతో పూజలు చేసిన పిదప ఎలాంటి అవరోధాలు రాకుండా ఆలయ నిర్మాణం పూర్తి చేసుకుంటుంది. భక్తులు తమ పాప విమోచనాన్ని పొందేందుకు ఇది చక్కని అవకాశం. ఉమామహేశ్వర స్వామి ఆశీస్సులతో భక్తుల కుటుంబాల్లో సుఖశాంతులు కలుగుతాయి. ఆలయంలో పూజలు చేసేందుకు వీలు కాని భక్తులు తమ ఇంటి వద్ద ఉదయం ఓ గంట సమయాన్ని కేటాయించి స్వామి వారిని స్మరిస్తూ ఉన్నా పుణ్యఫలం దక్కుతుంది.

- సంగారెడ్డి రూరల్

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి

● **టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.సోమశేఖర్**

కొండాపూర్: సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని, పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలనే డిమాండ్‌తో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి ఆధ్వర్యంలో గురువారం నాడు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.సోమశేఖర్ మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానం ఉద్యోగులకు తీవ్ర నష్టంగా పరిణమించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రెండ్లీ గవర్నమెంట్ అని చెప్పుకుంటూ ఉద్యోగుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నా అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు లక్ష్మారెడ్డి, నర్సింలు, వెంకటలక్ష్మి, నాగవసుమతి, రమేశ్, యూటీఎఫ్ నాయకులు వెంకన్న, సాయితేజ, సీపీఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు అరవింద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



మనోహర్(ఫైల్)

మనూరు: అప్పులబాధతో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంగారెడ్డి జిల్లా మనూరు మండలం డోవూరులో గురువారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన పెద్దగొల్ల మనోహర్(45)కు ఉన్న మూడెకరాల పొలంలో 4 బోర్లు వేసినా నీరు పడలేదు. దీనికి తోడు నాలుగు సంవత్సరాల నుంచి కరువు ఏర్పడింది. సాగుకు చేసిన అప్పులు, పిల్లల వివాహాలకు మొత్తం రూ.5లక్షల వరకు అప్పులయ్యాయి. ఆ విషయాలపై బాధ పడేవారన్నారు. తనకున్న మూడెకరాల్లో పత్తి, చెరకు సాగు చేశాడు. గురువారం పత్తికి మందు వేసొస్తానని పొలానికెళ్లిన మనోహర్ అక్కడున్న బోరుబావి వద్ద కరెంట్ తీగలను పట్టుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. మృతుడి భార్య బీరమ్మ పోలీసులకు, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికసాయం చేయాలని కోరుతున్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము-వెల్దుర్తి

రి.నం.527, గ్రామము మరియు మండలము వెల్దుర్తి, జిల్లా మెదక్. ఫోన్ నం.08452-228110

బంగారు ఆభరణములు వేలము ప్రకటన

దిగువ తెలిపిన బంగారు నగలు మా సంఘం నందు తాకట్టు పెట్టి రుణం తీసుకొని గడువు దాటినప్పటికీ చెల్లించనందు వలన ఈ చివరి నోటీసు ఇవ్వడం జరిగింది. బకాయి పడిన రుణమొత్తమును వడ్డీతో సహా ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలో చెల్లించగలరు, లేని పక్షంలో తాకట్టు పెట్టిన బంగారు నగలు బహిరంగ వేలం మొత్తానికి సరిపడా సొమ్ము వేలంలో రానిచో మీపై తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకొనగలము. వేలం తేది:18-08-2017 మరియు 19-08-2017లలో ఉ|| 10 గంటలకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, వెల్దుర్తి నందు వేలము వేయబడును.

క్ర. సం.	పేరు	తండ్రి పేరు	గ్రామము	లోన్ నం.	స్థూల బరువు
1.	తాటి మల్లమ్మ	రాములు	వెల్దుర్తి	594	15.190
2.	కోమరిశెట్టి సురేష్	రాంచంద్రయ్య	వెల్దుర్తి	993	41.320
3.	కె.నర్సింలు	పాపయ్య	కొప్పులపల్లి	1178	43.600
4.	యం.గోపాల్	వెంకయ్య	హస్తాల్‌పూర్	1203	30.850
5.	కొండి మాణిక్యం	శివరాములు	కొప్పులపల్లి	1222	5.060
6.	తాటి నర్సయ్య	రాములు	వెల్దుర్తి	1260	46.630
7.	పులబోయిన దశరథ	నారాయణ	బస్వాపూర్	1483	50.000
8.	చాకలి శికమ్మ	యాదగిరి	ఆరెగూడెం	1677	10.000
9.	తమ్మల గణేశ్	పోచయ్య	వెల్దుర్తి	1683	7.900
10.	పెద్దగొల్ల నర్సింలు	మల్లయ్య	కుకునూర్	1705	4.760
11.	గండి శేకులు	వీరమల్లయ్య	సెరిల్లా	1736	12.800
12.	కటికె గఫార్	మౌలాన	మంగళపర్తి	1746	21.000
13.	జక్కుల కిష్టయ్య	రామయ్య	కుకునూర్	1774	2.800
14.	బోయిని చంద్రశేకర్	లక్ష్మీనారాయణ	అందుగులపల్లి	1812	41.700
15.	బోయిని శ్రీహరి	లక్ష్మీనారాయణ	అందుగులపల్లి	1813	19.900
16.	గొడల కిష్టా రెడ్డి	జయరామ్ రెడ్డి	దరిపల్లి	1820	33.300
17.	నూగురు మురళి	రత్నయ్య	కుకునూర్	1834	17.500
18.	జి.బిక్షపతి	లింగయ్య	కొప్పులపల్లి	1838	3.200
19.	జి.శివరామ్ గౌడ్	కిష్టా గౌడ్	యశ్వంతరావుపేట్	1863	19.100
20.	లంబాడి రవి	భిక్య	చెర్లపల్లి	1914	20.000
21.	ఇ.భుమమ్మ	మైసయ్య	ఆరెగూడెం	1933	8.900
22.	పూజల మాణిక్యం	వీరేశలింగం	వెల్దుర్తి	1952	4.190
23.	గ్యాగరి భూదయ్య	పోచయ్య	కుకునూర్	1954	10.000
24.	జి.నాగరాజు	రాములు	వెల్దుర్తి	1957	5.000
25.	యం.డి.ముస్తఫా	బందీ అలీ	కుకునూర్	1968	5.300
26.	కందనూరి పుష్ప	రాజా గౌడ్	ఎదులపల్లి	1971	24.400
27.	జగ్గ లింగం	పోచయ్య	సెరిల్లా	1977	19.560
28.	పిట్ల రాజు	సత్తయ్య	యం.జలాల్‌పూర్	1985	30.500
29.	సిద్దుల యాదగిరి	వీరయ్య	మాణెపల్లి	1994	8.000
30.	పిట్ల బాబు	మానయ్య	నెల్లూర్	2002	37.200
31.	పిట్ల ప్రవీన్	సత్తయ్య	నెల్లూర్	2014	35.770
32.	సిద్దుల అమృత	యాదగిరి	మాణెపల్లి	2022	4.940
33.	జాల మురళి	జగమ్	యం.జలాల్‌పూర్	2023	5.000
34.	జమాల్‌పూర్ లక్ష్మన్	రాజారామ్	కుకునూర్	2043	4.900
35.	మట్టెల మైసయ్య	మల్లయ్య	బొమారం	2068	39.200
36.	మట్టెల మైసయ్య	మల్లయ్య	బొమారం	2079	52.500
37.	శివ్వ పోచయ్య	నర్సయ్య	చెర్లపల్లి	2143	26.200
38.	పావని శ్రీశైలం	రాములు	దామరంచ	2193	4.960

వేలము షరతులు: 1. వేలంలో బంగారు నగలు ఎలా ఉన్నది అలా అనే షరతుపై నిర్వహించబడును. 2. వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గల అభ్యర్థులు రూ.10,000/- (అక్షరాల పది వేలు) ధరావత్తు సొమ్మును సంఘం నందు చెల్లించవలెను, వేలము పూర్తయిన పిదప ధరావత్తు చెల్లించబడును. 3. వేలందారులు వేలం వేయబడు బంగారు నగల నాణ్యత, బరువు తనిఖీ చేసుకొనవచ్చును. ఒకసారి వేలము పూర్తి అయిన తరువాత నాణ్యత, బరువులకు సంబంధించి ఏ విధమైన ఫిర్యాదులనూ సంఘం అనుమతించదు. 4. వేలములో అత్యధిక మొత్తమునకు పాడిన వేలందారు వెంటనే మొత్తం సొమ్ము (ధరావత్తు మినహాయించి) చెల్లించి వారి యొక్క స్వంత బాధ్యతపై బంగారు నగలు స్వీకరించగలరు. వేలం ముగిసిన తరువాత వేలందారులు ఏ రకమైన అభ్యర్థనలనూ సంఘం అనుమతించదు. 5. ఏ విధమైన ముందస్తు సమాచారం లేకుండా వేలమును పూర్తిగా కాని, పాక్షికంగా కాని రద్దు చేయుటకు సంఘమునకు పూర్తి అధికారం కలదు. 6. ఏవిధమైన కారణములు తెలియజేయకుండా వేలందారును వేలం పాటలో పాల్గొనుటకు అనుమతించుటకు లేదా తిరస్కరించుటకు సంఘమునకు పూర్తి అధికారము కలదు. 7. వేలం అత్యధిక మొత్తమునకు పాడిన వేలందారు మొత్తం సొమ్మును చెల్లించని పక్షంలో వేలం వాయిదా గాని/రద్దు గాని చేయవలసి వచ్చినచో సంఘమునకు సంభవించబోవు నష్టాన్ని సదరు వేలందారు నుంచి వసూలు చేయు అధికారం సంఘమునకు కలదు.

తేది:10-08-2017 — సం/- ముఖ్య కార్యనిర్వహణాధికారి

వెల్దుర్తి — ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, వెల్దుర్తి

बैंक ऑफ़ इंडिया BOI బ్యాంక్ ఆఫ్ ఇండియా

రికవరీ శాఖ, 10-1-1199/2, పి.టి.ఐ. బిల్డింగ్, 2వ అంతస్తు, ఎ.సి.గార్డ్స్, హైదరాబాద్ - 500 004. టెలి: 040-23328143, 040-23322861, ఇ-మెయిల్ : Asset Recovery.Telangana@bankofindia.co.in

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8&9 క్రింద రుణగ్రహీతకు అమ్మకం ప్రకటన

పై చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన ప్రకటనకు అనుగుణంగా, బ్యాంక్ అధీకృత అధికారిచే **బ్యాంక్ ఆఫ్ ఇండియా** తరఫున దిగువ తెలిపిన ఆస్తులు స్వాధీనం చేసుకొనబడినవి. ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా సదరు చట్టంలోని రూలు 8 & 9 క్రింద **"ఎక్కడ ఎలా ఉన్నది అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అది ప్రాతిపదిక"**పై దిగువ ఇందులో వివరించిన ఆస్తులు విక్రయించుటకు బ్యాంకు అధీకృత అధికారి నిర్ణయించినారు.

రుణగ్రహీతలు/హామీదారుల పేరు & చిరునామా మరియు మొత్తం బకాయి	ఆస్తి వివరణ
1.M/s. శ్రీ మార్కెటింగ్ అసోసియేట్స్, 1-4-879/63, ప్లాట్ నం.100, SBI స్టాఫ్ కాలనీ, వెంచర్-1, గాంధీనగర్, హైదరాబాద్ - 500080. **2. శ్రీమతి కాట శ్రీరామ జయంతి,** 8-41/2, NCL ఎన్‌క్లేవ్ కాలనీ, పేట్ బషీరాబాద్, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500067. **3. శ్రీ కాట సత్యలింగ ప్రసాద్,** 8-41/2, NCL ఎన్‌క్లేవ్ కాలనీ, పేట్ బషీరాబాద్, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500067. **బకాయి మొత్తం రూ. 2,13,53,892.23/- + వ్యయాలు ఖర్చులు మొ॥. వానితో నెలవారీ విధానంలో 14.00% వంతున సాలీనా వడ్డీ + అపరాధ వడ్డీగా 2.00%.** సంప్రదించు నం.లు **040-23323923, 23323924,** క్రెడిట్ శాఖ: **040-23300449,** శాఖ: ఖైరతాబాద్	షెడ్యూలు **A: M/s శ్రీ మార్కెటింగ్ అసోసియేట్స్,** ప్రాతినిధ్యం వహించు దాని యజమాని శ్రీమతి కాట శ్రీ రామ జయంతి పేరున గల తూప్రాన్ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, మెదక్ జిల్లా, తూప్రాన్ రెవెన్యూ మండలం, కల్లకల్ గ్రామం & GP, సర్వే నం. 148 వద్ద గల 2473.46 చ.గజాల (323.76 మీటర్ల విస్తీర్ణంతో 1 షెడ్, 9.0 మీటర్ల విస్తీర్ణంతో వాచ్‌మెన్ రూమ్ మరియు 94.00 Rmt విస్తీర్ణంతో ప్రహరీ గోడతో కలిపి) విస్తీర్ణం, ప్లాట్ నం. 9-బి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నం. 2, **దక్షిణం:** ప్లాట్ నం. 9-ఎ, **తూర్పు:** ప్రస్తుతమున్న 12 మీ॥ల రోడ్డు, **పడమర:** ప్లాట్ నం. 10. **రిజర్వు ధర: రూ.51,93,000/-** **బయానా: రూ.6,00,000/-**

విక్రయ తేదీ మరియు సమయం : 12.09.2017న ఉ.11.00 గం. నుండి మ.1.30 గం. వరకు (విక్రయం పూర్తయ్యేంత వరకు బహుళ విస్తరణలతో)

ఆస్తి తనిఖీ తేదీ/సమయం: 01.09.2017న ఉ.11.00గం. నుండి మ.2.00గం.మధ్య

నియమ & నిబంధనలు :

1. వెబ్‌సైట్ **https://boi.auctiontiger.net** ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం/బిడ్డింగ్‌గా అమ్మకం వేలం జరుపబడును. **2.** ఆసక్తిగల బిడ్డర్లు చెల్లుబాటులోగల ఇ-మెయిల్ చిరునామా కలిగి ఉండవలెను. ఇ-వేలంలో పాల్గొనుటకు సంబంధించి ఏదేని వివరాల కొరకు **M/s. ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్, B-704/705, వాల్ స్ట్రీట్ II, ఓరియంట్ క్లబ్ ఎదురుగా, గుజరాత్ కాలేజ్ సమీపాన, ఎలిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006**ని సంప్రదించవచ్చును. (సంప్రదించు నం. **079-40230825/826/827/816 నుండి 824, మొబైల్ నం. 8341410158, ఇ-మెయిల్ ID : telangana@auctiontiger.net, support@auctiontiger.net) 3.** బిడ్డర్లు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు, వారి బిడ్లను దాఖలు చేయుటకు ముందు వేలం అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://www.auctiontiger.netను దర్శించవలసిందిగా సూచించబడుచున్నారు. **4.** బిడ్ల సంబంధిత వివరాలతో నిర్దిష్ట నమూనాలో ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ విధానం ద్వారా **అమ్మకం తేదీనా** లేదా ఆలోగా దాఖలు చేయాలి. **5.** బిడ్ల దాఖలకు ముందు **ఖాతా నం. 863090200000033, బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ శాఖ, హైదరాబాద్, IFSC కోడ్ : BKID0008630** జమకు నగదు/చెక్/ RTGS / NEFT ఫండ్ బదిలీ ద్వారా బయానా (EMD) చెల్లించాలి. **6.** బయానా UTR నంబరు సూచిస్తూ ఎన్‌క్లోజర్లతోపాటు తగువిధంగా నింపిన బిడ్ ఫారం కాపీని పైన తెలిపిన చిరునామా/ ఇ-మెయిల్‌కి వేలం తేదీకి ముందు పంపవలెను. ఆస్తి రిజర్వు ధర కంటే ఎక్కువ ధరకు విక్రయించబడును. అయితే, **రూ.10,000/-** కనీస మొత్తంతో రిజర్వు ధర కంటే ఎక్కువగా బిడ్ ధరను కోట్ చేయవలెను మరియు వేలంలో ఒక బిడ్డరు కంటే ఎక్కువమంది పాల్గొన్నచో ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో **రూ.15,000/-** గుణాంకాలలో వారి తదుపరి ఆఫర్లను బిడ్డరు పెంచుకొనవచ్చును. **7.** కృతార్థులైన బిడ్డర్లు అమ్మకం యొక్క అదే రోజున లేదా తరువాతి పనిదినమున బయానాతో కలిపి అమ్మకం ధరలో 25% చెల్లించాలి అమ్మకం నిర్ధారణ / అంగీకారం వారికి తెలియజేయబడిన **15 రోజులలో**గా అమ్మకం ధరలో మిగిలిన మొత్తాన్ని చెల్లించాలి. పైన తెలిపిన విధంగా SARFAESI చట్టంలోని చట్టం 9 (4) ప్రకారం అధీకృత అధికారిచే తదుపరి సమయం మంజూరు చేయవచ్చును మిగిలిన మొత్తం లేదా మొత్తంలో **25%** చెల్లించుటలో విఫలమైన సందర్భంలో, ఇప్పటికే చెల్లించిన మొత్తాలు జప్తు చేయబడును మరియు ఆస్తి తిరిగి విక్రయించబడును మరియు విఫలమైన కొనుగోలుదారు ఆస్తికిగల అన్ని క్లెయిమ్‌లు కోల్పోతారు. **8.** బ్యాంకు నిర్ధారణకు లోబడి విక్రయం ఉంటుంది. రుణగ్రహీత/హామీదారు అమ్మకం తేదీకి లేదా రిజిస్ట్రేషన్ రూపంలో ఆస్తి బదిలీకి ముందు పూర్తి మొత్తం బ్యాంకుకు చెల్లించినచో ఎలాంటి అమ్మకం జరుపబడదు/ప్రభావితం చూపబడదు/ప్రభావితమైన అమ్మకం రద్దు చేయబడును మరియు అమ్మకం నిర్వహించిన తరువాత అమ్మకం రద్దయిన సందర్భంలో బిడ్డరు బ్యాంక్‌పైగల ప్రయోజనంతోపాటు ఎటువంటి స్వభావంగల ఏదైనా క్లెయిమ్ కలిగి ఉండదు. కృతార్థులు కాని బిడ్డర్లకు **ఇ-వేలం** ప్రొసీడింగ్స్ ముగిసిన తర్వాత బయానా వాపసు ఇవ్వబడును. **9.** ఆస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అది నిబంధన"**పై విక్రయించబడును.కాగోరు బిడ్డర్లు బిడ్ల దాఖలు చేయుటకు ముందు బ్యాంక్ చార్జీలే కాకుండా ఏదేని అథారిటీ యొక్క ఆస్తిపై ఏవేని క్లెయిమ్/కోర్టు కేసు/దావా, చార్జీలకు సంబంధించి తమ సొంత విచారణలు చేసుకోవాలి మరియు ఆస్తి పరిమాణం, నాణ్యత,విస్తీర్ణం,టైటిల్ గురించి తాము సంతృప్తి చెందాలి, బిడ్ దాఖలు చేసిన తరువాత ఏదేని ఇతర విషయంపై లేదా ఆస్తిపై చార్జీలు/తాకట్టు రుణ భారాలు, అమ్మకానికి తీసుకు రాబడిన ఆస్తి మొ॥ వాటికి సంబంధించి ఎటువంటి క్లెయిమ్‌లు అనుమతించబడవు. **10.** ఎటువంటి కారణం తెలుపకుండా అమ్మకం నిలిపివేయు, వాయిదా వేయు/ రద్దు చేయు లేదా ఏదేని బిడ్‌ని అంగీకరించు లేదా తిరస్కరించు మరియు ఎటువంటి ముందస్తు ప్రకటన లేకుండా అమ్మకం నియమ నిబంధనలలో దేనినైనా మార్పు చేయుటకు కూడా పూర్తి హక్కు మరియు విచక్షణ క్రింది సంతకందారు కలిగియున్నారు. **11.** ఆస్తులకు సంబంధించి అమ్మకం సర్టిఫికెట్ జారీ సమయమున లేదా తరువాత ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్ పన్నులు, రేట్లు మరియు ఔట్ గోయింగ్స్, ప్రభుత్వానికి చెల్లించాల్సిన అన్ని చట్టబద్ధ బకాయిలు, రిజిస్ట్రేషన్ చార్జీలు,అమ్మకం సర్టిఫికెట్/ల వంటి వాటితో సహా స్టాంప్ డ్యూటీ, చార్జీలు కొనుగోలుదారు భరించాలి. గెలుపొందిన బిడ్డరు పేరు మీద మాత్రమే అమ్మకం సర్టిఫికెట్ జారీ చేయబడుతుంది. **12.** కాగోరు కొనుగోలుదార్లు అతని/ఆమె ఖర్చులతో ముందస్తు అపాయింట్‌మెంట్‌తో పైన తెలిపిన తేదీ మరియు సమయంలో ఆస్తి తనిఖీ చేసుకొనవచ్చును. ఆస్తి తనిఖీ మరియు ఆస్తి యొక్క తదుపరి వివరాల కొరకు పైన ఇచ్చిన ఫోన్ నంబర్లను సంప్రదించగలరు. **13.** కాగోరు బిడ్డర్లు బ్యాంకులోగల టైటిల్ డీడ్స్ కాపీలను అమలుపరచవల్సిందిగా మరియు జాగ్రత్త కోసం ఇటీవలి తాకట్టు రుణభారాల ధృవీకరణ పత్రం మరియు ఇతర రెవెన్యూ/మున్సిపల్ రికార్డులను పరిశీలించవల్సిందిగా మరియు ఆస్తిపై ఏదేని తాకట్టు రుణభారాలు మరియు టైటిల్‌పై సంతృప్తి చెందవల్సిందిగా సూచించబడుచున్నారు. **14.** బిడ్డర్లకు ఇచ్చిన యూజర్ ID నుండి వేయబడిన అన్ని బిడ్లు అతను/ఆమె ద్వారా మాత్రమే వేయబడినట్లు భావించబడును. **15.** బిడ్డరు అమ్మకం నియమనిబంధనలను చదివి మరియు అర్థం చేసుకొని, వాటికి కట్టుబడి ఉన్నట్లు భావించవలెను. **16.** పైన తెలిపిన నిబంధనలు మరియు కాలానుగుణంగా సవరించబడిన విధంగా SARFAESI చట్టం, రూల్సు 2002లో నిర్దేశించిన నియమాలకు లోబడి మరియు ఏదేని కోర్టు/ట్రిబ్యునల్ సమక్షంలో అపరిష్కృతంగా ఉన్న కేసులు/దావాపై ఆధారపడి కూడా అమ్మకం ఉంటుంది. **17.** బిడ్డర్లు వారు ఎంచుకున్న ప్రదేశాల నుండి బిడ్డింగ్ కొరకు **ఇ-వేలంలో** పాల్గొనవచ్చును / ఇంటర్నెట్ కనెక్టివిటీ గురించి బిడ్డరు తనంతతాను రూఢిపరుచుకొనవలెను. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టం క్రాష్ డౌన్, విద్యుత్ అంతరాయాలు మొ॥ వానికి బ్యాంక్ / సర్వీస్ ప్రొవైడర్ ఎలాంటి బాధ్యత వహించరు.

రుణగ్రహీత మరియు హామీదారులకు అమ్మకం ప్రకటన

డియర్ సర్/మేడమ్,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్,2002 మరియు దానిలో రూపొందించిన నియమాల క్రింద అన్ని అమ్మకం అధికారాలు వినియోగిస్తూ ఈ అమ్మకం ప్రకటనను జారీ చేయుటకు పూర్తి అధికారాలను బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు కలిగియున్నారు. పైన తెలిపిన బ్యాంక్‌చే మంజూరు చేయబడిన అడ్వాన్స్‌లకు సంబంధించి నెలవారీ వాయిదాలు , వ్యయాలు మరియు చార్జీలు వగైరాతో బకాయి మొత్తాలు మరియు వడ్డీ చెల్లించుటలో మీరు విఫలమైనారు. అందువలన, 60 రోజులలోగా పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించుటకు సెక్షన్ 13(2) క్రింద మీకు బ్యాంక్ డిమాండ్ ప్రకటన జారీ చేసింది. 60 రోజులు దాటిన తరువాత కూడా మొత్తాన్ని చెల్లించుటలో మీరు విఫలమైనారు.అందువలన, అధీకృత అధికారి సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ,పైన తెలిపిన షెడ్యూలులో మరింత స్పష్టంగా వివరించిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు మరియు వార్తా ప్రకటన ప్రచురణ తేదీకి ముందు మొత్తం చెల్లించాలని మీకు అమ్మకం ప్రకటనలు జారీ చేశారు.అమ్మకానికి నిర్ణయించిన తేదిలోగా పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించుటకు మీకు ఇందువూలంగా ఈ ప్రకటన ఇవ్వబడింది, లేనిచో సదరు ఆస్తి విక్రయించబడును మరియు మిగులు బకాయి ఏదైనా ఉంటే వడ్డీ మరియు ఖర్చులతో మీ నుండి రాబట్టుకొనబడును. డిమాండ్ ప్రకటనకు, స్వాధీనం చేసుకొనుటకు, మదింపు మరియు అమ్మక ఆస్తులు వగైరాలకు సంబంధించిన అన్ని ఖర్చులు అమ్మకం ప్రొసీడ్స్ నుండి మొదట తగ్గించబడతాయి అని గమనించగలరు. బయానా డిపాజిట్‌తో కలుపుకొని అందులోని నియమ నిబంధనలతో నిర్వహించబడే వేలంలో పాల్గొనుటకు తగిన కొనుగోలుదారులను తీసుకోనుటకు మీకు స్వేచ్ఛ కలదు. అవి దిగువ సంతకందారుచే వసూలు చేయబడవచ్చును మరియు అమ్మకం ప్రొసీడ్స్‌లో మిగిలినది పైన తెలిపిన విధంగా మీ బకాయి నిమిత్తం తగిన విధంగా వసూలు చేయబడతాయి. తదనంతరం రాబట్టుకొనవలసిన మొత్తం మిగిలిన బకాయి మొత్తం చెల్లించు సమయంలో పరిశీలనలోకి తీసుకొనబడుతుంది

ప్రదేశం : హైదరాబాద్, తేది : 11.08.2017 — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఉల్లి ధర పైపైకి !

• ఆందోళనలో వినియోగదారులు



నారాయణఖేడ్ : ఉల్లి ధరలు పెరుగుతున్నాయి. వారం క్రితం కిలో ఉల్లి ధర రూ.20 వరకు పలికింది. ప్రస్తుతం రూ.30 కి చేరుకుంది. రైతులు పండించిన ఉల్లి పంట నిల్వలు పూర్తికావడంతో ధరలకు రెక్కలు వచ్చాయి. నారాయణఖేడ్ ప్రాంతంలో ఎక్కువగా ఉల్లి సాగు చేస్తారు. రెండు సంవత్సరాలుగా తాము పండించిన పంటకు గిట్టుబాటు రాక సతమతం అయ్యామని ప్రస్తుతం తమ వద్ద ఉన్న నిల్వలు విక్రయించాక ధరలు పెరుగుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం స్థానికంగా ఉల్లిగడ్డ లభించకపోవడంతో వ్యాపారులు మహారాష్ట్రలోని షోలాపూర్ నుంచి దిగుమతి చేసుకొని విక్రయిస్తున్నారు. దీంతో ఉల్లి ధరలు ఒక్కసారిగా పెరుగుతున్నాయి. పక్షం రోజుల వ్యవధిలోనే కిలో ఉల్లి గడ్డ ధర రూ.10 పెరిగింది. స్థానికంగా ఉల్లి పంట లేదని, అందువల్ల ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసి విక్రయిస్తున్నామని, మరింత ధర కూడా పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు తెలుపుతున్నారు. ఇప్పటికే టమాట, పచ్చిమిర్చికి తోడు ఉల్లి మండుతుండడంతో వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధర పెరుగకుండా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



స్థానికంగా లభించకనే పెరిగిన ధరలు

స్థానికంగా ఉల్లి పంట అందుబాటులో లేకపోవడం వల్లే ధరలు పెరిగాయి. ఇక్కడే లభించే ఉల్లిని కిలో రూ.20 చొప్పున విక్రయించాం. ప్రస్తుతం మహారాష్ట్రలోని షోలాపూర్ నుంచి కొనుగోలు చేసి తీసుకువచ్చి విక్రయిస్తున్నాం. ధర మరింత పెరిగే అవకాశం కూడా ఉంది. కొత్త పంట స్థానికంగా అందుబాటులోకి వస్తేనే ధరలు తగ్గే అవకాశం ఉంటుంది.

- యూసుఫ్, వ్యాపారి

కానిస్టేబుళ్ల బదిలీ చేపట్టాలి

• ఎక్సైజ్ కమిషనర్‌కు ఉద్యోగుల వినతి



ఎక్సైజ్ కమిషనర్ చంద్రవదన్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎక్సైజ్ కానిస్టేబుళ్లు

సంగారెడ్డి అర్బన్ : ఎక్సైజ్‌శాఖలో పనిచేస్తున్న కానిస్టేబుల్, హెడ్‌కానిస్టేబుళ్ల బదిలీలు నిర్వహించాలని కోరుతూ గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ చంద్రవన్‌కు ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ సెంట్రల్ సంఘం అధ్యక్షుడు ఎండీ ఇక్రమ్‌అలీ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో జరిగినవి తప్పా ఇప్పటి వరకు బదిలీలు జరగలేవన్నారు. నూతనంగా ఏర్పడిన జిల్లాలకు క్యాడర్ స్ట్రెంత్ ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. అలాగే సీనియర్, జూనియర్ కానిస్టేబుల్స్, లేడి కానిస్టేబుల్స్‌ను సమానంగా స్టేషన్‌కు కేటాయిస్తూ బదిలీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోపాల్, భాస్కర్‌రెడ్డి, రాజిరెడ్డి, నగేశ్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

హరితహారం లక్ష్యం నెలాఖరుకు పూర్తిచేయాలి

• తూప్రాన్ ఆర్డీవో ఓజే మధు

తూప్రాన్: హరితహారంలో గ్రామాలకు నిర్ధేశించిన లక్ష్యాలను ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని తూప్రాన్ ఆర్డీవో ఓజే మధు అన్నారు. ప్రతి గ్రామంలో 40వేల మొక్కల లక్ష్యం పూర్తి చేసేందుకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని ఆయన సూచించారు. గురువారం మెదక్ జిల్లా తూప్రాన్‌లో తూప్రాన్, మనోహరాబాద్ మండలాల హరితహారం లక్ష్యాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. తూప్రాన్ ఎంపీడీవో చెన్నమనేని శ్రీనివాస్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆర్డీవో మధు ముఖ్యఅతిదిగా హాజరయ్యారు. వర్షాలు కురుస్తున్నందున సాధ్యమైనంత త్వరగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని సూచించారు. శుక్రవారం నుంచి రోజుకో గ్రామంలో మొక్కలు నాటాలన్నారు. హరితహారంలో కిష్టాపూర్, అల్లాపూర్ వెనుకబడిపోయాయని, ఘనపూర్‌లో 20వేల మొక్కలను నాటి ముందంజలో ఉన్నట్లు తెలిపారు. గ్రామాల వారీగా సమీక్షా నిర్వహించిన అధికారులు లక్ష్యం పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు.

నులిపురుగులను నివారిద్దాం

• ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలి

• జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్ కన్నన్

సంగారెడ్డి అర్బన్ : నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని జిల్లా కలెక్టర్ మాణిక్యరాజ్ కన్నన్ సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 1-19 సంవత్సరాల వయస్సు వారిలో నులిపురుగులు ఉండి వారిలో ఆరోగ్య సమస్యలు ఏర్పడుతాయన్నారు. వాటి నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు చప్పరించి మింగాలని సూచించారు. నులిపురుగుల ద్వారా వచ్చే సమస్యలు వాటి వలన కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో మోజీరాంరాథోడ్, ఎంసీహెచ్ ప్రత్యేకాధికారి గాయత్రీదేవీ, ఆర్‌బీఎస్‌కె కో ఆర్డినేటర్ శశాంక్ దేశ్‌పాండే, పీవోడీడీ హిరణ్మయి, డెమో అధికారి ప్రసాద్, వైద్యురాలు ప్రత్యూష, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్ కన్నన్

కొండాపూర్ పీహెచ్‌సీలో వైద్యసేవలు భేష్

• సాధారణ ప్రసవాల్లో ఆదర్శంగా నిలవాలి

• రోగులకు అందుబాటులో ఉండాలి

• కలెక్టర్ మాణిక్కరాజ్ కన్నన్

కొండాపూర్ : కొండాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు అందిస్తున్న వైద్యసేవలు బేష్ అని కలెక్టర్ మాణిక్యరాజ్‌కన్నన్ అన్నారు. గురువారం ఆయన కొండాపూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాధారణ ప్రసవాల్లో కొండాపూర్ పీహెచ్‌సీ జిల్లాలో ఆదర్శంగా ఉండాలని డాక్టర్ రేష్మాఅంజుమ్‌కు సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్‌లో ప్రసవాలకు సంబంధించిన నెల సరి నమోదును ఎలా చేస్తున్నారని వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ కిట్‌కు సంబంధించిన ఏఎన్‌సీ కార్డులను పరిశీలించారు. జూలై మాసంలో కొండాపూర్ పీహెచ్‌సీలో 30 సాధారణ ప్రసవాలు జరగగా 27 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశామని కలెక్టర్‌కు రేష్మాఅంజుమ్ తెలిపారు. అలాగే కొండాపూర్ నుంచి ఆపరేషన్ల నిమిత్తం 11 మందికి సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో పెద్దాపరేషన్లు చేశారని తెలిపారు. ఆగస్టు మాసం ప్రారంభమై పది రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు 12 సాధారణ ప్రసవాలు, ఐదు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశామని రేష్మాఅంజుమ్ కలెక్టర్‌కు వివరించారు. ప్రభుత్వ ఆస్పత్రులలోనే ప్రసవాలు జరిగేలా చూడాలని, దానికి సంబంధించి ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలతో క్షేత్రస్థాయిలో ప్రణాళిక తయారు చేయించాలని అన్నారు. ఆస్పత్రి వచ్చే రోగులకు చక్కటి వైద్యం అందేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కలెక్టర్ వెంట కేసీఆర్ కిట్ అధికారిని గాయత్రీదేవి, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.



కొండాపూర్ పీహెచ్‌సీలో పరిశీలిస్తున్న కలెక్టర్ మాణిక్కరాజ్‌కన్నన్



రేషన్ షాపులో ఈ పాస్ విధానాన్ని పరిశీలిస్తున్న జేసీ వాసం వెంకటేశ్వర్లు

అవినీతి నిర్మూలనకే 'ఈ-పాస్'

• జేసీ వెంకటేశ్వర్లు

సంగారెడ్డి రూరల్ : ప్రజా పంపిణీ వ్యవస్థలో అవినీతి అంతమొందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల్లో ఈ పాస్ విధానాన్ని ప్రవేశపెట్టిందని, ఈ విధానంతో అర్హులైన వినియోగదారులకు రేషన్ సరుకులు సక్రమంగా అంది న్యాయం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు అన్నారు. కంది మండల కేంద్రంలో గురువారం రేషన్ షాపులో ఈ పాస్ విధానాన్ని జేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాస్ విధానంలో సరుకుల పంపిణీ అర్హులైన వినియోగదారులకు న్యాయంగా జరుగుతాయని, వినియోగదారులు తమ వేలి ముద్రలు వేసి సరుకులు తీసుకోవాలని వెల్లడించారు. ఇప్పటి నుంచి ప్రతి నెల 25వ తేది వరకు సరుకుల పంపిణీ జరుగుతుందని, వినియోగదారులు నిధానంగా సరుకులు తీసుకుని ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. రేషన్ డీలర్లు 25వ తేది వరకు సరుకులు ఇవ్వని పక్షంలో తమకు ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు అందిన వెంటనే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి జితెందర్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ సురేష్ కుమార్, రేషన్ డీలర్ యాదమ్మ, వినియోగదారులు ఉన్నారు.

ఓటరు నమోదును విజయవంతం చేయాలి

• ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించండి

• తహసీల్దార్లకు ఆర్డీవో ఆదేశాలు

సంగారెడ్డి రూరల్ : ఓటరు నమోదుకు అధికారులు సన్నద్ధం కావాలని ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి తహసీల్దార్లకు ఆదేశించారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో గురువారం తహసీల్దార్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలో బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి అందరి వివరాలను సేకరించి ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంపై తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు బాధ్యత తీసుకుని ఈ నెల 11వ తేదీ నుంచి కార్యక్రమాన్ని చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సులో ఎన్నికల విభాగం ఉప తహసీల్దార్ సయ్యద్ ఉమర్‌పాష, ఎండీవో విజయలక్ష్మి, సంగారెడ్డి, కంది, కొండాపూర్, సదాశివపేట తహసీల్దార్లు విజయ్‌కుమార్, గోవర్ధన్, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి

ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వం

• తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్‌అర్బన్: ప్రాజెక్టుల రీడిజైనింగ్ పేరుతో ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. గజ్వేల్‌లోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీఆర్‌ఎస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ప్రథమ ప్రాధాన్యతగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి, ప్రాజెక్టుల కింద రైతులకు నీరందించాలన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో కర్ణాటక ప్రభుత్వం బాబ్లీ ప్రాజెక్టు ఎత్తు పెంచుతుంటే టీడీపీ పోరాడిందని గుర్తు చేశారు. బాబ్లీ ప్రాజెక్టు ఎత్తు పెంచితే తెలంగాణకు నీరురావని పోరాడిన చరిత్ర తెలుగుదేశం పార్టీకి ఉందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ను పూర్తి చేయాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, అందులో భాగంగానే కాళేశ్వరం ప్రాజెక్టుకు టెండర్లు పిలిచి తమకు ఓట్లు వేస్తేనే ఈ ప్రాజెక్టులు పూర్తవుతాయని చెప్పేందుకు యత్నిస్తున్నారన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వంటేరు

రింగ్‌రోడ్డుపై ఘోర ప్రమాదం

- ఇద్దరు యువకులు మృతి
- కారును ఢీకొన్న గుర్తుతెలియని వాహనం
- నుజ్జునుజ్జయిన మృతదేహాలు
- కొల్లూరు సమీపంలో ఘటన




మృతులు జహీర్, షకీల్

పటాన్‌చెరు రూరల్ : రింగురోడ్డుపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందిన సంఘటన గురువారం బీడీఎల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొల్లూరు సమీపంలో జరిగింది. సీఐ వేణుగోపాల్‌రెడ్డి అందించిన వివరాల ప్రకారం.. తాడబండకు చెందిన జహీర్ (30), అతడి స్నేహితుడు ముత్తంగి సిల్వర్ భవాచి వద్ద ఉన్న పాన్‌షాప్ యజమాని అయిన షకీల్(32)తో కలిసి వర్ణ కారులో అర్ధరాత్రి దాటిన తరువా పటాన్‌చెరు నుంచి శంషాబాద్‌కు బయలుదేరారు. గుర్తు తెలియని వాహనం కారును బలంగా ఢీకొనటంతో జహీర్, షకీల్ కారులోనే మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీడీఎల్ పోలీసలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలు కారులోనే ఇరుక్కుని నుజ్జునుజ్జు కావటంతో బయటకు తీయటానికి పోలీసులు చాలా శ్రమించాల్సి వచ్చింది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

బిల్లు వాచింది.. గుండె ఆగింది

కరెంట్ బిల్లు రూ.90 వేలు రావడంతో గుండెపోటుతో వ్యక్తి మృతి



బాబుమియా (ఫైల్)

జహీరాబాద్ : ఇంటి కరెంటు బిల్లు రూ.90 వేలు వచ్చిందనే బెంగతో వ్యక్తి గుండెపోటుకు గురై మృతి చెందిన సంఘటన జహీరాబాద్ మండలం దిడిగి గ్రామంలో జరిగింది. గ్రామస్థులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దేవునూరి బాబు మియా(55)కు గత నెలకు సంబంధించిన కరెంటు బిల్లు రూ.90 వేల వరకు వచ్చిందని విద్యుతు అధికారులు తెలిపారు. తనకు ప్రతి నెలా రూ.300 కంటే మించి బిల్లు రాదని, ఈసారి రూ.90 వేలు ఎలా వచ్చిందోనని ఈ విషయం బుధవారం సాయంత్రం ఇరుగుపొరుగు వారితో, కుటుంబీకులతో చెబుతూ ఆందోళనకు గురయ్యాడు. అనంతరం రాత్రి 9 గంటల ప్రాంతంలో గుండెపోటుకు గురై మృతి చెందాడు. మృతుడు రోజు వారి కూలీ కింద పని చేస్తాడు. మృతుడికి భార్య, ఐదు మంది పిల్లలు ఉన్నారు. ఇదిలా ఉండగా గ్రామంలో 100 మందికి రూ.50 వేల నుంచి రూ.1.25 లక్షల వరకు విద్యుత్ బిల్లు వచ్చిందని గ్రామస్థులు తెలిపారు. ఈ విషయమై విద్యుత్ డీఈ జయరాంను వివరణ కోరగా గ్రామంలో బిల్లులు వచ్చినమాట వాస్తవమేనని, కానీ వాటిని ఎవరికి ఇవ్వలేదని తెలిపారు. సవరించే పనుల్లో ఉన్నామని పేర్కొన్నారు. ఎవరూ కూడా బెంగపడాల్సిన అవసరం లేదని చెప్పారు.

అభివృద్ధిలో తెలంగాణ నంబర్‌వన్

- ఉపముఖ్యమంత్రి మహమూద్‌అలీ

చేగుంట: భారతదేశంలో జరుగుతున్న అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రమే నంబర్‌వన్ స్థానంలో ఉందని తెలంగాణ ఉప ముఖ్య మంత్రి మహమూద్ అలీ అన్నారు. నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ గ్రామంలో జరిగిన ముఖ్య మంత్రి కేసీఆర్ బహిరంగ సభ అనంతరం హైదరాబాద్‌కు తిరిగి వెళ్తూ చేగుంట పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామాంతపూర్ గ్రామంలో ఆగి విలేకరుల తో మాట్లాడారు. అభివృద్ధి విషయంలో ఏ రాష్ట్రంలో లేనంతగా 21 శాతం అభివృద్ధి రేటుతో ముందున్నామని వెల్లడించారు. రాష్ట్రం ఏర్పడితే అల్లర్లు జరుగుతాయనే అప్పటి ముఖ్యమంత్రులు రాజ శేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి చెప్పినదానికి విరుద్ధంగా సెక్యులర్ స్టేట్‌గా, ఎలాంటి అల్లర్లులేని రాష్ట్రంగా తెలంగాణ ఉందని పేర్కొన్నారు. కరెంటు కోసం రోడ్డెక్కిన రైతులపై ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్రాలతో తొక్కించారని, కానీ ఈనాడు రైతులు అడగక ముందే 24 గంటల కరెంటు అంది స్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని అన్నారు. కేసీఆర్‌లాంటి డైన మిక్ తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పునరుజ్జీవం ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరంది తెలంగాణ పలు జిల్లాలు సస్యశ్యామలం కానున్నాయని పేర్కొన్నారు.

'డబుల్'తో పాటు ఇందిరమ్మ ఇళ్లు

- నిర్మాణంలో 21,393 ఇళ్లు
- బిల్లుల చెల్లింపునకు తహసీల్దార్లతో ఆరా
- ఇప్పటికే రూ.335.62 కోట్ల వ్యయం
- లబ్ధిదారులు 1,09,122 మంది
- బకాయిల రద్దు జీవో విడుదలైతే లబ్ధిదారులకు ప్రయోజనం



కంగ్టి మండలం ముకుల్‌తండాలో పూర్తయిన ఇందిరమ్మ ఇల్లు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి : ఒక వైపు డబుల్ బెడ్‌రూం ఇళ్లకు ప్రాధాన్యమిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం మరోపక్క ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కొనసాగిస్తున్నది. ఇదివరలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కూడా పూర్తి చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇల్లు లేని పేదలకు రూ.5.60 లక్షల వ్యయంతో కూడిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను మంజూరు చేస్తున్న ప్రభుత్వం గతంలో మంజూరైన లక్ష రూపాయల వ్యయంతో ఉన్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను కొనసాగించడం అధికార, అనధికారవర్గాల్లో చర్చనీయాంశమవుతున్నది.

నిర్మాణంలో 21,393 ఇందిరమ్మ ఇళ్లు

జిల్లాలో ఇంకా 21,393 ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. 26 మండలాల్లో 3,214 ఇళ్లు పునాదులస్థాయిలో ఉండగా, 11,589 ఇళ్లు బేస్మెంట్ నిర్మాణంలో ఉన్నాయి. అలాగే 2,284 ఇళ్లు లెంటల్‌స్థాయిలో, 4,306 ఇళ్లు రూఫ్‌స్థాయిలో ఉన్నాయి. ఈ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. అందుకే జిల్లా యంత్రాంగం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ స్థాయిలపై, లబ్ధిదారుల వివరాలతో కూడిన నివేదిక ఇవ్వాల్సిందిగా తహసీల్దార్లను ఆదేశించింది. వారు ఇచ్చే నివేదిక ఆధారంగా బిల్లులను బ్యాంక్ ఖాతాలలో జమ చేస్తామని అధికారవర్గాలు తెలిపాయి.

పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లు 87,729

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం మొదలైన 2006 నుంచి ఇప్పటివరకు పదేళ్ల కాలంలో 87,729 ఇళ్ల నిర్మాణాలను జిల్లా యంత్రాంగం పూర్తి చేయించింది. వీటి నిర్మాణాల కోసం ప్రభుత్వం రూ.335.62 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. నియోజకవర్గాల వారిగా పరిశీలిస్తే సంగారెడ్డి నియోజకవర్గంలో 14,879 ఇళ్లు నిర్మాణాలు పూర్తి కాగా, 2118 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. పటాన్‌చెరు నియోజకవర్గంలో 5,962 ఇళ్లను నిర్మించిన ప్రభుత్వం ఇంకా 666 ఇళ్లను నిర్మిస్తున్నది. అలాగే జహీరాబాద్ నియోజకవర్గంలో 24,567 ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాగా, 7,836 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. నారాయణఖేడ్ నియోజకవర్గంలో (మెదక్ జిల్లాలో కలిసిన పెద్దశంకరంపేట మండలం మినహా) 21,880 ఇళ్ల నిర్మాణాలు పూర్తవగా, ఇంకా 4,745 ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. అందోలు నియోజకవర్గంలో (మెదక్ జిల్లాలో కలిసిన అల్లాదుర్గం, రేగోడ్, టేక్మాలు మండలాలు మినహా) 16,494 ఇళ్ల నిర్మాణాలు జరగగా, 5,403 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. ఇక ఈ జిల్లాలో ఉన్న నర్సాపూర్ నియోజకవర్గం హత్నూర మండలంలో 3,947 ఇళ్ల నిర్మాణాలు జరగగా, 625 ఇళ్ల నిర్మాణం జరుగుతున్నది. గడిచిన పదేళ్ల కాలంలో సంగారెడ్డి జిల్లాకు మంజూరైన 1,09,122 ఇళ్లలో ఎస్సీ లబ్ధిదారులు 27,029 మంది ఉన్నారు. అలాగే ఎస్టీలు 13,372 మంది ఉండగా, ఇతరులు 68,721 మంది ఉన్నారు.

ఇంటి నిర్మాణ వ్యయం

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు గ్రామస్థాయిలో 70 వేల రూపాయల చొప్పున, మున్సిపాలిటీ ప్రాంతంలో రూ.80 వేల చొప్పున ప్రభుత్వం మంజూరు చేసింది. గ్రామస్థాయిలో నిర్మాణాలకు ఒక్కో ఇంటికి మంజూరు చేసిన రూ.70 వేలలో ప్రభుత్వ రుణం రూ.47,500 కాగా సబ్సిడీ రూ.20,500 ఇచ్చింది. మిగతా రూ.2,000 లబ్ధిదారులు ఖర్చు చేసుకోవాలి. అలాగే పట్టణ ప్రాంతాలలో ఒక్కో ఇంటి నిర్మాణానికి మంజూరు చేసిన రూ.80 వేలలో రూ.66 వేల రుణం, రూ.9 వేల సబ్సిడీని ప్రభుత్వం ఇచ్చింది. మిగిలిన రూ.5 వేలను లబ్ధిదారుడు భరించుకోవాల్సి వచ్చింది. అయితే ఎస్సీ, ఎస్టీల కోసం ప్రభుత్వం అదనంగా రుణాలను మంజూరు చేసింది. ఎస్సీలు టాయ్‌లెట్లు నిర్మించుకోవడం కోసం గ్రామాలలో రూ.30 వేల చొప్పున, మున్సిపాలిటీలలో రూ.20 వేల చొప్పున చెల్లించింది. అలాగే ఎస్టీలకు గ్రామాలలో రూ.35 వేల చొప్పున రుణం ఇచ్చిన ప్రభుత్వం మున్సిపాలిటీలలో రూ.25 వేల చొప్పున ఇచ్చింది.

విడుదల కాని జీవో

ఇలా ఉండగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం లబ్ధిదారులకు ఇచ్చిన రుణాల బకాయలను రద్దు చేసినట్టు ముఖ్యమంత్రి కేసీఆర్ గత నెల మొదటి వారంలో ప్రకటించారు. దాంతో తీసుకున్న రుణాలను చెల్లించే పని తప్పిందని లబ్ధిదారులు సంబరపడ్డారు. అయితే నెల రోజులైనా బకాయిల రద్దుకు సంబంధించిన జీవో రాలేదని అధికార వర్గాలు తెలిపాయి. అయినా బకాయిలను చెల్లించాలంటూ లబ్ధిదారులను అడగడం లేదని ఆ వర్గాలు తెలిపాయి. బకాయాల రద్దుకు సంబంధించి జీవో వెలువడితే ఇప్పటి వరకు ఖర్చు చేసిన రూ.335.62 కోట్లు మాఫీ అయినట్టే. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల 1,09,122 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనున్నది.

అక్రమార్కులను వదిలేసిన సర్కారు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అక్రమాలకు పాల్పడ్డ రాజకీయ నాయకులను, ఉద్యోగులను ప్రభుత్వం వదిలేసింది. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో అందోలు మండలం డాకూర్ వద్ద నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న అప్పటి టీఆర్ఎస్ అధినేత, ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల అక్రమార్కుల భరతం పడతామని హెచ్చరించిన విషయం తెలిసిందే. టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అవకతవకలపై సీబీసీఐడీ విచారణకు ఆదేశించింది. ప్రయోగాత్మకంగా అందోలు, నారాయణఖేడ్ నియోజకవర్గాలలో విచారణ చేసిన సీబీసీఐడీ అక్రమాలను గుర్తించి, ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందించింది. అప్పట్లో గృహ నిర్మాణ సంస్థ సిబ్బంది కొందరిపై సస్పెన్షన్ వేటు వేసింది. రాజకీయ నాయకులపై మాత్రమే ఎలాంటి చర్యలు చేపట్టలేదు. క్రమంగా ఇందిరమ్మ ఇళ్లపై ఉదాసీన వైఖరి అవలంభించింది. ప్రభుత్వ చర్యల వల్ల సీబీసీఐడీ కూడా విచారణను అర్థాంతరంగా నిలిపివేసింది.

కమ్యూనిస్టులతో పెట్టుకుంటే కాలగర్భంలో కలిపేస్తాం

- జీఎస్టీతో పేదలపై మోయలేని భారం
- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆదిరెడ్డి

సంగారెడ్డి రూరల్ : నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులతో పెట్టుకుంటే కాలగర్భంలో కలిపేస్తామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లేపల్లి ఆదిరెడ్డి సీఎం కేసీఆర్‌ను హెచ్చరించారు. సంగారెడ్డిలో గురువారం సీపీఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజా సమస్యలను పరిష్కరించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగినందుకు కమ్యూనిస్టులపై సీఎం కేసీఆర్ దురహంకారంతో కళ్లు మూసుకుపోయి విమర్శలు చేస్తారా అని ప్రశ్నించారు. నేరేళ్ల ఘటనలో దళితులపై దాడులకు పాల్పడిన పోలీసులు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ హిమాన్షు పరిశ్రమ డైరెక్టర్‌గా ఉంటూ ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు నిర్వహించడం చట్ట విరుద్ధమని, వెంటనే మంత్రి కేటీఆర్ తన మంత్రి పదవికి రాజీనామా సమర్పించాలని అన్నారు. జీఎస్టీతో పేదలపై మోయలేని భారం పడిందని, ఈ విధానం వల్ల నిరుపేదలకు ఒరిగిందేమి లేదని ఎద్దేవా చేశారు. మోదీ ప్రభుత్వంలో దళితులపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయని, గో రక్ష పేరుతో భౌతికదాడులకు పాల్పడుతున్నారన్నారు. దళితులకు రక్షణ కరువైందని విమర్శించారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీ, జిల్లా కార్యవర్గ సభ్యులు పన్యాల వజీర్ బేగ్, ఎంఏ. రహ్మాన్, తాజొద్దీన్, నాయకులు బాల్‌రెడ్డి, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లేపల్లి ఆదిరెడ్డి

సినిమాలు

పటాన్‌చెరు	
ఎస్ఎస్‌వీ	జయ జానకి నాయక
రుక్మిణి	లై

రామచంద్రాపురం	
సంగీత	జయ జానకి నాయక
జ్యోతి	ఫిదా

సదాశివపేట	
జ్యోతి	ఫిదా
మహేశ్వరి	నేనే రాజు నేనే మంత్రి

బొల్లారం	
జ్యోతి	జయ జానకి నాయక

సంగారెడ్డి	
నటరాజ్	జయ జానకి నాయక
రుక్మిణి	ఫిదా
సితార	లై

జోగిపేట	
శ్రీవెంకటేశ్వర	జయ జానకి నాయక

ఎమ్మెల్యే బాబుమోహన్ ఆధ్వర్యంలో

సీఎం సభకెళ్లిన టీఆర్ఎస్ నాయకులు



బాబుమోహన్ ఆధ్వర్యంలో సభకు వెళ్లిన నాయకులు

జోగిపేట: అందోలు శాసనసభ్యుడు బాబుమోహన్ ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పోచంపాడులో జరిగిన సీఎం బహిరంగ సభకు తరలివెళ్లారు. జోగిపేట నుంచి ఏఎంసీ చైర్మన్ డీ.బీ. నాగభూషణంతో వెళ్లిన నాయకులను, వివిధ మండలాల నాయకుల ఆధ్వర్యంలో వెళ్లిన నాయకులను ఎమ్మెల్యే బాబూ మోహన్ రామాయంపేట వద్ద కలిశారు. అక్కడి నుంచి నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బాబుమోహన్ ఆధ్వర్యంలో వాహనాల్లో పోచంపాడు బహిరంగ సభకు వెళ్లారు. సభకెళ్లినవారిలో డీసీఎంస్ చైర్మన్ సిద్ధన్నపాటిల్, జోగిపేట, రాయికోడ్ ఏఎంసీ చైర్మన్లు డీ.బీ. నాగభూషణం, ఏసయ్య, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు సుభాష్‌రావు, గోవర్ధన్, వీరారెడ్డి, యూసుఫ్, అందోలు-జోగిపేట నగరపంచాయతీ అధ్యక్షుడు చాపల వెంకటేశం, నాయకులు లింగాగౌడ్, పత్తి వీరేశంగుప్త, సార శ్రీధర్, నాగరత్నంగౌడ్, ఖాజామియా, అల్లె గోపాల్, ప్రవీణ్‌రెడ్డి, నర్సింహగౌడ్, వెంకటక్రిష్ణారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, శేరి మాణిక్‌రెడ్డి, వినోద్‌రెడ్డి తదితరులున్నారు.

సర్వశిక్షా అభియాన్

జిల్లా జేఏసీ అధ్యక్షుడిగా శేషాద్రి



పటాన్‌చెరు రూరల్: సర్వశిక్షా అభియాన్ జిల్లా జేఏసీ అధ్యక్షుడిగా మదురనేని శేషాద్రి ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర సర్వశిక్షా అభియాన్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి ఆయనకు నియమక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శేషాద్రి మాట్లాడుతూ సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలపై పోరాడతానన్నారు. తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ తదితర నాయకులందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

గడ్డపోతారం హమాలీ సంఘం అధ్యక్షుడిగా అశోక్



హమాలీ సంఘం జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు

జిన్నారం: గడ్డపోతారం పారిశ్రామికవాడ హమాలీ సంఘం అధ్యక్షుడిగా మాజీ సర్పంచ్ ఎంపీ అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం గడ్డపోతారంలో పారిశ్రామిక ప్రాంత హమాలీ సంఘాన్ని ఏర్పాటు చేయగా అశోక్‌ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం జెండాను ఆవిష్కరించారు. హమాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, మెరుగైన భృతి లభించేలా చూస్తామని అశోక్ తెలిపారు. హమాలీ సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మజ్దూర్ సంఘ్ రాష్ట్ర జేసీగా కృష్ణారెడ్డి

జిన్నారం: భారతీయ జనతా పార్టీ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్(జేసీ)గా కృష్ణారెడ్డి నియమితులయ్యారు. గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి బొల్లారంకు చెందిన కృష్ణారెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు.

కళాశాలల బంద్ విజయవంతం

సంగారెడ్డి అర్బన్: ఏబీవీపీ రాష్ట్రశాఖ పిలుపు మేరకు గురువారం చేపట్టిన కళాశాలల బంద్ విజయవంతమైంది. సంగారెడ్డిలోని కళాశాలలను స్వచ్ఛందంగా బంద్ పాటించినప్పటికీ, మరికొన్ని కళాశాలల తరగతులను నాయకులు బహిష్కరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సంగమేశ్వర్ మట్లాడుతూ ఏబీవీపీ నాయకులు అరెస్టు, లాఠీ చార్జికి నిరసనగా బంద్ చేపట్టామన్నారు.

‘సీపీఎస్’ను రద్దుచేయాలని ఉపాధ్యాయ సంఘాల ధర్నా

- **తహసీల్ కార్యాలయాల ఎదుట వివిధ సంఘాల ఆందోళన**
- **అధికారులకు వినతిపత్రాల అందజేత**

హత్నూర: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హత్నూర తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆయా ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఆ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఎన్నో ఏళ్లుగా పాలకుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని(సీపీఎస్) విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అందరికీ వర్తింపజేయాలని వారు కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంజీవయ్య, శ్రీనివాస్‌రావు, శివశంకర్, రవి, జయరాంరెడ్డి, రవీందర్, భానుప్రకాష్, చంద్రయ్య, భాస్కర్ రెడ్డి, రాజు, హిమబిందు పాల్గొన్నారు.

జోగిపేటలో

జోగిపేట: ఉద్యోగుల పాలిట యమపాశంగా మారిన కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్) విధానాన్ని రద్దు చేయాల్సిందేనని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) జిల్లా కార్యదర్శి నాసర్ పటేల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఆధ్వర్యంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నయీంకు వినతిపత్రం సమర్పించారు. నాసర్‌పటేల్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఆయన వెంట టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి నాసర్ పటేల్, నాయకులు సాయిలు, రమేశ్‌గౌడ్, చంద్రప్రకాష్, జయప్రకాశ్, రఫీఖ్, అశోక్, నాయక్ ఉన్నారు.

జిన్నారంలో

జిన్నారం: ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలంటూ గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ తెలిపారు. గురువారం జిన్నారంలో మాట్లాడుతూ ఉమ్మడి మండల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో 11న జిన్నారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని, ఉపాధ్యాయులందరు పాల్గొనాలని ఆయన కోరారు.



జోగిపేట, హత్నూరలో తహసీల్దార్ కార్యాలయ అధికారులకు వినతిపత్రాలను ఇస్తున్న ఉపాధ్యాయ సంఘాలు

బీడీఎల్ కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేసేవరకు ఉద్యమిస్తాం

- **పరిశ్రమ ఎదుట మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ నిరాహారదీక్ష**

పటాన్‌చెరు: మండల పరిధిలోని బీడీఎల్ పరిశ్రమలో పనిచేస్తున్న వందలాది మంది కాంట్రాక్టు కార్మికుల పొట్ట కొట్టేలా యాజమాన్యం వ్యవహరిస్తోందని, కేంద్ర ప్రభుత్వం జారీచేసిన జీవోలను అమలు చేయడం లేదని బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ ఆరోపించారు. కాంట్రాక్టు కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆయనతో పాటు బీజేపీ నాయకులు పరిశ్రమ గేటు వద్ద నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీహెచ్ఎంసీకి కేవలం 15కిలోమీటర్ల లోపల ఉన్నందున కాంట్రాక్టు కార్మికులను వేతన, భత్యాలను పెంచుతూ క్యాటగిరీని మారుస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ మేరకు కేంద్రం కనీస వేతన సవరణ బోర్డు సైతం ఆ పెంచిన వేతనాలను అమలుచేస్తూ తక్షణం బకాయిలు చెల్లించాలని పరిశ్రమ యాజమాన్యాన్ని ఆదేశించిందన్నారు. గతంలో బీడీఎల్ పరిశ్రమ ఎదుట ఆంధోళన నిర్వహిస్తే కంచన్‌బాగ్ కేంద్ర కార్యాలయంలో యాజమాన్యం చర్చలకు పిలిపించారని నందీశ్వర్ పేర్కొన్నారు. ఆ సమావేశంలో కేంద్ర కనీస వేతన సంఘం చైర్మన్ గోవర్ధన్, తాను చర్చించగా వారంరోజుల్లో బకాయిలు చెల్లించి, సవరించిన వేతనాలను అమలు చేస్తామని నమ్మించారన్నారు. ఆ మాట ఇచ్చి రెండు నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలోనే కాంట్రాక్టు కార్మికులు శ్రమదోపిడీకి గురికావడం సిగ్గుచేటన్నారు. వారికి న్యాయం జరిగే వరకు ఉద్యమిస్తామన్నారు. కాగా.. బీడీఎల్ పరిశ్రమ ఎదుట ఆందోళన నిర్వహిస్తూ పరిశ్రమలోకి వెళ్లే కార్మికులను అడ్డుకుని ఉత్పత్తులు స్తంభింపజేస్తామని ఆయన హెచ్చరించారు. నందీశ్వర్‌గౌడ్ వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నరేందర్‌రెడ్డి, నాయకులు ప్రభాకర్ గుప్త, శ్రీనివాస్‌గుప్త, మహేందర్, పుణ్యవతి, కల్యాణి, తేజావతి, రాజన్‌సింగ్, పటేల్‌సుధాకర్, అంతంగౌడ్, బైండ్లకుమార్, రాజశేఖర్‌రెడ్డి, ప్రదీప్ ఉన్నారు.



నిరాహారదీక్ష చేస్తున్న నందీశ్వర్‌గౌడ్, బీజేపీ నాయకులు

‘లయన్స్ క్లబ్‌లు సేవకు మారుపేరు’

జోగిపేట: లయన్స్ క్లబ్‌లు సేవకు మారుపేరని క్లబ్ మాజీ గవర్నర్, మాజీ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ బాబూరావు అన్నారు. బుధవారం రాత్రి నిర్వహించిన క్లబ్ 44వ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అవసరమున్నవారికి సేవలు అందించడంలో లయన్స్ క్లబ్‌లు ఎల్లప్పుడూ ముందుంటాయన్నారు. ఇదిలా ఉండగా... జోగిపేట క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం జరిగింది. క్లబ్ 44వ అధ్యక్షుడిగా ప్రముఖ వ్యాపారవేత్త ఐజాక్ సుధాకర్, కార్యదర్శిగా పట్లూరి శివప్రకాష్, కోశాధికారిగా రాంబాబు, ఉపాధ్యక్షుడిగా పిరగారి సంతోష్ కుమార్, రీజయన్ చైర్మన్‌గా ప్రముఖ న్యాయవాది ఎస్.క్రిష్ణారెడ్డి, జోనల్ చైర్మన్‌గా ప్రముఖ విద్యావేత్త ఎం.విజయ్‌కుమార్‌గుప్తలతో మాజీ గవర్నర్ ఓబుల్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్లు డాక్టర్ రవీందర్‌గౌడ్, వీరేశం, సెకండ్ గవర్నర్ జనార్ధన్‌రెడ్డి, గ్లోబల్ సర్వీస్ టీం(జీఎస్‌టీ) కోఆర్డినేటర్ సూర్యరాజ్, రీజియన్ చైర్మన్ ఎస్.కృష్ణారెడ్డి, జోనల్ చైర్మన్ ఎం.విజయ్‌కుమార్ గుప్త, మాజీ చైర్మన్లు డాక్టర్ అనంత్ రెడ్డి, గజేందర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, హరినారాయణ వర్మ, రవిశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న క్లబ్ మాజీ గవర్నర్ బాబురావు

వరుణ దేవుడికి ప్రత్యేక పూజలు

గుమ్మడిదల: వరుణ దేవుడా.. కరుణించి వర్షాలు కురిపించాలని గుమ్మడిదల మండలం బొంతపల్లి నాయకులు, గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఆ గ్రామంలోని వీరన్నచెరువు వద్ద ఆలయకమిటీ చైర్మన్ ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు సురబి నాగేందర్‌గౌడ్, ఆలయకమిటీ మాజీ చైర్మన్లు గటాటి భద్రప్ప, సద్ది విజయభాస్కర్‌రెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు గౌరీశంకర్, వీరభద్రస్వామి ఆలయ అర్చకులు తదితరులు వీరన్నచెరువు వద్ద వరుణ దేవుడికి పూజలు నిర్వహించారు. కొన్ని రోజులుగా వర్షాలు లేక, పంటలు, చెరువులు ఎండిపోతుండడంతో రైతులు పడుతున్న కష్టాలు అన్నీ ఇన్నీ కావన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చక్రపాణి, సురబి వినోద్ గౌడ్, కృష్ణ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



వీరన్నచెరువు వద్ద పూజలు చేస్తున్న నాయకులు, ప్రజలు

❖ ఆంధ్రజ్యోతికి ఫోన్ చేయండి

- ప్రకటనలు ఇచ్చేందుకు.. 9951609964
- దినపత్రిక చందాదారుడిగా చేరేందుకు.. 9885343119
- మీ ప్రాంత సమస్యలను మాకు చెప్పేందుకు.. 9985411354

నూతన జిల్లాల ప్రకారం డీఎస్సీ నిర్వహించాలి

• డీఎస్సీ సాధన సమితి వినతి

సంగారెడ్డి అర్బన్: నూతన జిల్లాల ప్రకారం డీఎస్సీ నిర్వహించాలని కోరుతూ గురువారం హైదరాబాద్ విద్యాశాఖ సంచాలకుడు కిషన్‌కు జిల్లా డీఎస్సీ సాధన సమితి నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. సాధన సమితి సభ్యులు యెన్నం అనిల్ రెడ్డి, శివానందస్వామి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలవారీగా డీఎస్సీ నిర్వహిస్తే, ఎంపికైన అభ్యర్థులు బదిలీల్లో వారి సొంత జిల్లాలకెళితే వెనుకబడి ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి తీవ్ర ఆటంకం ఏర్పడుతుందన్నారు. కావున ఉపాధ్యాయ నియామకాలను నూతన జిల్లాల వారీగా నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మహబూబ్‌అలీ, రాజు, సయ్యద్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, విజయ్‌కుమార్, సురేశ్, అలీముద్దీన్ పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మందు అందజేత

సంగారెడ్డి రూరల్: సంగారెడ్డి మండలం కల్పగూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం నులిపురుగుల నివారణ మందును వేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగదీశ్వర్ మాట్లాడుతూ తమ బాధ్యతగా విద్యార్థులందరికీ నులిపురుగుల నివారణ మందును అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సుగుణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'మాదకద్రవ్యాల రుగ్మతను తరిమేయాలి'



సదస్సులో మాట్లాడుతున్న సీఐ రామకృష్ణారెడ్డి

సంగారెడ్డి అర్బన్: మాదకద్రవ్యాల రుగ్మతను తరిమేయాలని సంగారెడ్డి పట్టణ సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. సంగారెడ్డిలోని వైఎంఆర్ గార్డెన్స్‌లో గురువారం తెలంగాణ యువజన సంఘాల సమితి, టీజీవీపీ, గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మాదకద్రవ్యాల వాడకంతో అనేక దుష్పరిణామాలుంటాయన్నారు. యువత వాటికి బానిసలై చనిపోయే ప్రమాదముందన్నారు. యువత మనస్సు నిలకడగా ఉంచుకుంటే ఏదైనా సాధించవచ్చని ఆయన సూచించారు. మాదకద్రవ్యాలు, ప్రోత్సాహించే వారి సమాచారం ఇవ్వాలని ప్రజలను సీఐ కోరారు. ప్రభుత్వ వైద్యురాలు సరిత మాట్లాడుతూ మాదకద్రవ్యాలు ప్రాణాంతకమన్నారు. డ్రగ్స్ విషయంలో ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరించాలని కోరారు. యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాలక్రిష్ణ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకంతో యువత జీవితం నాశనమయ్యే ప్రమాదముందన్నారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు.

ఈ సమావేశంలో యువజన సంఘాల రాష్ట్ర నాయకుడు గాల్‌రెడ్డి, టీజీవీపీ నాయకులు శిశ, గణేశ్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పూల్‌సింగ్‌నాయక్, లక్ష్మీనారాయణ, కరాటే మాస్టర్ సాజిద్, సునిత, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

హరితహారాన్ని పరిశీలించిన జడ్పీ సీఈవో



మొక్కలను పరిశీలిస్తున్న రవికుమార్

కొండాపూర్: జాతీయ రహదారికి ఇరువైపులా మొక్కలను నాటాలన్న మంత్రి ఆదేశాలను అమలు పర్చేందుకు జిల్లా కలెక్టర్ మాణిక్యరాజ్‌కన్నన్ జిల్లాస్థాయి అధికారులకు సూచించిన విషయం తెలిసిందే. హరితహారంలో భాగంగా గురువారం కొండాపూర్ ఎంపీపీ కార్యాలయ ఆవరణలోని మొక్కలను జడ్పీ సీఈవో రవికుమార్ పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో స్వప్నతో సమావేశమై కొండాపూర్ పరిధిలో హైవే విస్తీర్ణం ఎంత ఉందన్న వివరాలను తెలుసుకున్నారు. మండలంలో హరితహారం కార్యక్రమం గత ఏడాది, ప్రస్తుత సంవత్సరం ఏలా సాగిందని ఆరా తీశారు. ప్రతి గ్రామంలో హరితహారాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఆయన వెంట ఈవోపీఆర్డీ శ్రీనివాస్ ఉన్నారు.

జాబ్‌మేళాలను వినియోగించుకోవాలి : డీఆర్డీవో



జాబ్‌మేళాలో మాట్లాడుతున్న డీఆర్డీవో వెంకటేశ్వర్లు

సంగారెడ్డి అర్బన్: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న జాబ్ మేళాలను యువకులు, నిరుద్యోగులు వినియోగించుకోవాలని డీఆర్డీవో వెంకటేశ్వర్లు సూచించారు. సంగారెడ్డిలోని జిల్లా సమాఖ్య భవనంలో గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నిర్వహించిన తోషిబా కంపెనీ జాబ్‌మేళాకు ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ సంస్థ ద్వారా ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. కాగా.. జాబ్‌మేళాకు 97మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ సిద్దారెడ్డి, ఏపీఎం శివశంకర్, సిబ్బంది అహ్మద్ పాల్గొన్నారు.

'పోచంపల్లి' సభకెళ్లిన టీఆర్ఎస్ నేతలు



సీఎం సభకు బయలుదేరిన కొండాపూర్ నాయకులు

కొండాపూర్: నిజామాబాద్ జిల్లా పోచంపాడులో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవానికి సీఎం కేసీఆర్ నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రవనిఠకి కొండాపూర్ మండల టీఆర్ఎస్ నాయకులు వెళ్లారు. తెలంగాణ ముద్దు బిడ్డ కేసీఆర్ రైతుల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నారని ఎంపీపీ విఠల్ అన్నారు. సభకు వెళ్లినవారిలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు అమీరుద్దీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభుదాస్, టీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, సర్పంచులు గోవర్ధన్‌రెడ్డి, ఫయిూం, రుక్మద్దీన్, సంతోష్, మాజీ ఎంపీపీ దేశ్ పాండే, మండల నాయకులు రాజారెడ్డి, రాజునాయక్, ప్రేమానందం, పద్మారావు, అంజిరెడ్డి, కుమార్, కలింగరెడ్డి తదితరులు ఉన్నారు.

సదాశివపేట నుంచి



సదాశివపేట నుంచి వెళ్లిన నాయకులు

సదాశివపేట రూరల్: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకం కార్యక్రమంలో భాగంగా సీఎం కేసీఆర్ సభకు గురువారం సదాశివపేట పట్టణ, మండల టీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. ఆ పార్టీ మండలాధ్యక్షుడు గడీల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ రూ.2వేల కోట్లతో ఎస్సారెస్పీ పునరుజ్జీవం పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పోచంపాడుకు వెళ్లినవారిలో టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, ఎంపీటీసీ అశోక్, మండల నాయకులు మాణిక్యం, శివకుమార్, నరేష్, శ్రీనివాస్, మధుకర్‌రెడ్డి, ఆరీఫ్, కౌన్సిలర్లు చింతా గోపాల్, బిక్షపతి, పట్టణ ప్రధాన కార్యదర్శి చిన్న, నాయకులు సుభాష్, రాజు, సత్యం తదితరులున్నారు.

టి.మాస్ ఆవిర్భావ సభ పోస్టర్ విడుదల



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

సదాశివపేట: సంగారెడ్డిలో ఈ నెల 13న నిర్వహించే తెలంగాణ ప్రజా సామాజిక సంఘాల ఐక్య వేదిక (టి.మాస్ ఫోరం) ఆవిర్భావ సభ పోస్టర్‌ను గురువారం స్థానిక ఐబీలో పట్టణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గొంగ్లూరి ప్రభు, సీఐటీయూ జిల్లా నాయకులు వి.ప్రవీణ్‌కుమార్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు అనీల్, కేవీపీఎస్ నాయకులు చంద్రయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఆశోక్, ఆరెకట్కె సంఘం అధ్యక్షుడు రాంచందర్, ఖయ్యూం ఆ పోస్టర్‌ను విడుదల చేశారు.

'మెగా జాబ్‌మేళా' విజయవంతం

• హాజరైన నాలుగు వేల మంది అభ్యర్థులు

పటాన్‌చెరు: పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో గురువారం నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఈ మేళాను ప్రారంభించారు. సుమారు 35 పరిశ్రమలు ఈ మేళాకు హాజరయ్యాయి. ఉద్యోగాల కోసం నాలుగు వేల మంది విద్యార్థులు, నిరుద్యోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గంలో పెద్దఎత్తున పలు సంస్థలు, భారీ పరిశ్రమలు ఉన్నప్పటికీ స్థానిక యువతకు ఉద్యోగాలు లభించడం లేదన్న ప్రధాన ఆరోపణ ఉందన్నారు. దానిని దూరం చేసేందుకు పలు సంస్థల యాజమాన్యాలతో చర్చించి, స్థానిక యువతకు ఉద్యోగాలు ఇచ్చేలా ఒప్పించామని ఆయన పేర్కొన్నారు. పలు సంస్థలు నిరుద్యోగులకు మౌకిక, రాతపరీక్షలను నిర్వహించాయి. సుమారు వెయ్యి మంది వరకు ఉపాధి లభించే అవకాశాలున్నాయని మెగా జాబ్‌మేళా నిర్వాహకులు తెలిపారు.



జాబ్‌మేళాకు హాజరైన అభ్యర్థులు

ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్ ఏర్పాటు



టాయిలెట్స్‌ను ప్రారంభించిన పరిశ్రమ ప్రతినిధులు

జిన్నారం: మండల పరిధిలోని బొల్లారం గ్రామ బీసీకాలనీలో గల ప్రభుత్వ పాఠశాలకు సాయి లైఫ్ సైన్స్ పరిశ్రమ ఆధ్వర్యంలో టాయిలెట్స్‌ను ప్రారంభించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సాయి లైఫ్ సైన్స్ పరిశ్రమ ప్రతినిధులు, మాజీ జడ్పీటీసీ బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి పాల్గొన్నారు. పరిశ్రమ తరపున రూ.2.40లక్షలతో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం టాయిలెట్స్‌ను ఏర్పాటుచేశారు. అదేవిధంగా ఫర్నిచర్, ప్లేట్లను అందజేశారు. అనంతరం పరిశ్రమ ప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని పరిశ్రమ తరపున మౌలిక వసతులు కల్పించాలని నిర్ణయించి టాయిలెట్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

డాక్టర్ వచ్చారు.. మందులిస్తున్నారు



గొర్రెల పథకాన్ని వివరిస్తున్న ఇర్ఫానుద్దీన్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కంది: కంది పశువైద్యశాలకు డాక్టర్ వచ్చారు.. మందులు కూడా ఇచ్చారు. 'డాక్టర్ రారు..మందులివ్వరు' శీర్షికన గురువారం ప్రచురితమైన కథనానికి ఆ శాఖ జేసీ రామారావురాథోడ్ స్పందించారు. కంది పశువైద్యాధికారి ఎండీ ఇర్ఫానుద్దీన్‌సిద్దికిని పిలిపించి సంజాయిషీ అడిగారు. ఇకపై ఈ పరిస్థితి రావద్దని హెచ్చరించారు. దీంతో ఇర్ఫానుద్దీన్ కంది తండాకెళ్లి పశువులకు వైద్యపరీక్షలు చేశారు. పాడిరైతులకు పలు సూచనలు చేసి, పశువులకు టీకాలు, మందులు ఇచ్చారు. రెండో విడత గొర్రెల యూనిట్ల చెక్కులను లబ్ధిదారుల నుంచి ఆయన స్వీకరించారు.

'గోపాలమిత్రల సమస్యలను పరిష్కరించాలి'

సంగారెడ్డి అర్బన్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం గోపాలమిత్ర సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ రామారావు రాథోడ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్ర గోపాలమిత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు తుక్కారెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల 60 వీర్యనాళికలను అమ్మిస్తూ, తద్వారా నెలకు రూ.2400 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 1255 మంది గోపాలమిత్రల వద్ద ఏడాదికి పశుగణాభివృద్ధి సంస్థ సీఈవో పేరిట 3 కోట్ల 61 లక్షల 44 వేల రూపాయలను తీసుకుంటున్నారన్నారు. రైతు సోదరులకు వీర్యనాళికలు ఉచితంగా సరఫరా చేసి, గోపాల మిత్రలకు కనీస వేతనం చెల్లిస్తే తప్ప తాము సంస్థ ద్వారా చేపట్టే కార్యక్రమాల్లో పాల్గొనబోమని స్పష్టం చేశారు. విజయడైరీకి తమ సేవలు వినియోగించుకోవాలని, 1962 టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తేవాలని, గోపాలమిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలని తుక్కారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రమేశ్, ప్రభు, సత్యనారాయణ, శివకుమార్ పాల్గొన్నారు.



జేడీకి వినతిపత్రాన్నిస్తున్న గోపాలమిత్రలు

నారాయణఖేడ్ సినిమాలు

షేట్కార్‌సువర్ణ జయ జానకి నాయక
వెంకటేశ్వర లై

పెద్దశంకరంపేట

లక్ష్మి జయ జానకి నాయక

తల్లిపాలు శ్రేష్ఠమైనవి

• డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో

నారాయణఖేడ్: తల్లిపాలు శ్రేష్టమైనవని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో భాస్కర్ అన్నారు. గురువారం స్థానిక బాలసదనం ఆవరణలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలు, సామూహిక శీమంతాల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పుట్టిన వెంటనే బిడ్డలకు తల్లిపాలు ఇవ్వడంతో చిన్నారుల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అందువల్ల తల్లిపాల సంస్కృతి రక్షణ ప్రోత్సాహం తదితర కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ కూడా పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీడీపీవో బ్రహ్మాజీ, సీహెచ్‌వో వజ్రమణి, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు జమున, కృష్ణప్రియ, సురేఖ, సుజాత, స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధ్యక్షులు శాంతికుమార్‌రాజు, సూపరింటెండెంట్ సురేశ్ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కల్హేర్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును బాధితుడు కుమ్మరి జనార్ధన్‌కు గురువారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అందజేశారు. ప్రమాదంలో గాయపడిన జనార్దన్‌కు హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స జరిపించారు. అందులో రూ.20,000 సీఎం రిలీఫ్ ఫండ్ కింద మజూరు కావడంతో ఎమ్మెల్యే బాధితుడికి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో కల్హేర్ సర్పంచ్ డీప్లానాయక్, నాయకులు నర్సింహాగౌడ్, గుమ్మడి కిష్టయ్య, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకట్‌నాయక్ పాల్గొన్నారు.

'పునరావాసం సాయం అందించిన ఎమ్మెల్యే'

నారాయణఖేడ్: అట్రాసిటి కేసులో పునరావాసం కింద బాధిత మహిళకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 8 లక్షల 25 వేల ఆర్థిక సాయం చెక్కును ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి గురువారం అందజేశారు. కంగ్టి మండలం ఘన్‌పూర్‌కు చెందిన రాజేందర్ పవార్‌ను గత సంవత్సరం కొందరు హత్య చేయడంతో అప్పట్లో పోలీసులు నిందితులపై అట్రాసిటి చట్టం ప్రకారం కేసు నమోదు చేయడంతో బాదితురాలికి పునరావాసం కింద ప్రభుత్వం విడుదల చేసిన రూ.8 లక్షల 25 వేలను రాజేందర్ భార్య శోభాబాయికి ఎమ్మెల్యే అందజేశారు. ఈ మేరకు ప్రతి నెల రూ.5 వేల భ్రుతి కూడా అందుతుందని ఎమ్మెల్యే తెలిపారు. కాగా మనూరు మండలం దుద్దగొండకు చెందిన మహేందర్‌రెడ్డికి వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ముందస్తుగా లక్ష రూపాయల ఎల్‌వోసీ ప్రొసీడింగ్‌ను కూడా ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్‌కమిటీ సభ్యులు రవీందర్‌నాయక్, టీఆర్ఎస్ నాయకులు బొడ్ల వెంకటేశం, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, గణపతి ఉన్నారు.

హజ్ యాత్రకు వెళ్లే వారికి సన్మానం చేసిన మాజీ ఎంపీ

నారాయణఖేడ్: నారాయణఖేడ్ నుంచి హజ్ యాత్రకు వెళ్తున్న ముగ్గురికి జహీరాబాద్ మాజీ ఎంపీ సురేశ్‌షెట్కార్ బుధవారం రాత్రి నారాయణఖేడ్‌లోని తన గృహంలో సన్మానించారు. హజ్ యాత్రకు జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు రషీద్, వ్యాపారులు జకీర్యా, భషీర్‌లు వెళ్తుండడంతో సురేశ్‌షెట్కార్ వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక మండలి మాజీ సభ్యులు నగేశ్ షెట్కార్, మాజీ ఎంపీపీ శంకరయ్యస్వామి, మండల కోఆప్షన్ సభ్యులు తాహేర్, మాజీ కోఆప్షన్ సభ్యులు అశ్వాక్ అలీ, దశరత్‌సేట్, నారాయణసేట్, భారీసేట్ ఉన్నారు.

నారాయణఖేడ్‌లో ఓ మోస్తరుగా వర్షం

నారాయణఖేడ్: నారాయణఖేడ్‌లో గురువారం సాయంత్రం ఓ మోస్తరుగా వర్షం కురిసింది. బుధవారం నామమాత్రంగా వర్షం కురిసినప్పటికీ గురువారం సాయంత్రం ఓ మోస్తరుగా కురియడంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పక్షం రోజులుగా వర్షాలు లేక పోవడంతో కష్టపడిసాగు చేసిన పెసర, తదితర పంటలు ఎండుముఖం పడుతున్నాయని రైతన్నలు ఆందోళన చెందుతున్న క్రమంలో కొద్ది మేరకు వర్షాలు కురుస్తుండడంతో పంటలకు జీవం పోసినట్లు అవుతుందని రైతులు తెలుపుతున్నారు.

పర్యవేక్షణ లోపం...విద్యార్థులకు శాపం

• ఇష్టానుసారంగా వస్తున్న వలంటీర్లు

• దిగజారుతున్న విద్యా ప్రమాణాలు



పోమానాయక్ తండా పాఠశాల

ంగ్టి: పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు దిగజారకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం విద్యా సంవత్సరం ఆరంభంలోనే విద్యావలంటీర్ల నియామకం చేపట్టినప్పటికీ అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగా విద్యా ప్రమాణాలు దిగజారుతున్నాయి. మండలంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉండగా రెగ్యులర్ టీచర్లు కేవలం 41 మంది మాత్రమే ఉన్నారు. ఉపాధ్యాయులు లేని లోటును తీర్చేందుకు ఆరంభంలోనే 152 మంది విద్యావాలంటీర్లను నియమించారు. కానీ కొంత మంది వలంటీర్లు ప్రభుత్వ ఆశయానికి గండి కొడుతూ ఇష్టానుసారంగా విధులకు హాజరవుతుండగా మరికొన్ని పాఠశాలల్లో వంతుల వారిగా వాలంటీర్లు విధులకు వస్తున్నట్లు ఆరోపణలొస్తున్నాయి. వాలంటీర్ల వేతనాలను రూ.8 వేల నుంచి 12 వేలకు పెంచినప్పటికీ చిత్తశుద్ధితో పని చేయడం లేదని విమర్శలొస్తున్నాయి. ప్రత్యేకంగా గిరిజన తండా ల్లోపట్టుమని పది మంది విద్యార్థులు సైతం లేకపోయినప్పటికీ ఇద్దరు చొప్పున వీవీలను నియమించారు. పోమాతండా లాంటి పాఠశాలల్లో వాలంటీర్లు యథేశ్చగా విధులకు గైర్హాజరవుతూ అధికారులకు మాత్రం తప్పుడు నివేదికలు అందిస్తున్నారనే విమర్శలొస్తున్నాయి. విద్యాశాఖాధికారులు పాఠశాలలపై పర్యవేక్షణ చేపట్టక పోతుండడంతో వాలంటీర్లు ఆడిందే ఆట పాడిందే పాట అన్న రీతిలో విధులకు హాజరవుతూ విద్యా ప్రమాణాలు దిగజారుస్తున్నారని తల్లి దండ్రులు ఆరోపిస్తున్నారు.

విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయి



విద్యావలంటీర్లు ఇష్టానుసారంగా విధులకు హాజరవుతుండడంతో విద్యా ప్రమాణాలు దిగజారుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని మూడేళ్లుగా తన పిల్లలను రెగ్యూలర్‌గా బడికి పంపుతున్నప్పటికీ కనీసం పేరు కూడా రాయలేక పోతున్నారన్నారు. అధికారులు పాఠశాలలపై తనిఖీ చేపట్టాలన్నారు.

- దత్తు, నాగూర్(బి)

మాటలతో పబ్బం గడుపుతున్న ప్రభుత్వం

• ఇచ్చిన హామీలను విస్మరిస్తూ...ప్రజలను మభ్య పెడుతున్నారు.

• లక్ష ఎకరాలకు సాగు నీటి మాట ఏమైంది

• ఎంపీపీ సంజీవరెడ్డి



శిలాఫలకం వేసి వదిలి వేశారని చూపుతున్న ఎంపీపీ సంజీవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు

నారాయణఖేడ్: ఆరవై సంవత్సరాలలో సాధించనిది తాము సాధిస్తున్నామని గొప్పలు చెబుతున్న టీఆర్ఎస్ నాయకులు మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారే తప్ప ఆచరణలో ఎక్కడ అభివృద్ధి లేదని స్థానిక ఎంపీపీ సంజీవరెడ్డి పేర్కొన్నారు. గురువారం నారాయణఖేడ్ ఎంపీపీ ఆవరణలో రెండు సంవత్సరాల క్రితం టీఆర్ఎస్ నాయకులు ఉప ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని స్త్రీ శక్తి భవన నిర్మాణానికి శిలా ఫలకం వేసి ప్రస్తుతం దానిని పట్టించుకోవడం లేదని ఆయన కార్యకర్తలతో కలసి ఆ శిలాఫలకాన్ని చూపించారు. అనంతరం మాట్లాడుతూ ఉపఎన్నికలు రావడంతో ప్రజలను మభ్యపెట్టారే తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో మంజూరైన కార్యక్రమాలనే తాము మంజూరు చేసినట్లు గొప్పలు చెబుతున్నారే తప్ప ఎక్కడ కొత్తగా అభివృద్ధి లేదన్నారు. అనేక సబ్ స్టేషన్లు కాంగ్రెస్ హయాంలోనే ఏర్పాటు చేయడం జరిగిందని, మరి కొన్నింటికి ప్రతిపాదనలు కూడా చేయించినప్పటికీ అప్పటి ఎమ్మెల్యే కిష్టారెడ్డి అకాల మరణం చెందారన్నారు. టీఆర్ఎస్ నాయకులు కల్హేర్ మండలంలో 132కేవీ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేసినప్పటికీ ఇప్పటి వరకు పనులు ఎందుకు ప్రారంభించలేదన్నారు. ఎత్తిపోతల పథకాల ఆధునీకరణకు నిధులు మంజూరైనట్లు గొప్పలు చెబుతున్న ప్రభుత్వం నుంచి రూపాయి కూడా విడుదల కాలేదని అదే నల్లవాగు ప్రాజెక్టు పనుల ద్వారా తమ పార్టీ వారికి ప్రయోజనం చేకూర్చే విధంగా ఆ పార్టీ నాయకులు నిధులను మంజూరు చేయించుకున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఆత్మ చైర్మన్ చీనూరి భాస్కర్, పీఏసీఎస్ చైర్మన్ సంగారెడ్డి, ఎంపీటీసీలు పండరిరెడ్డి, దత్తుగౌడ్, నాయకులు విఠల్‌రావు, మాణిక్యం, శంకర్‌ముదిరాజ్, నరేశ్‌యాదవ్, ప్రభాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఉపాధ్యక్షులు వినోద్‌పాటిల్ ఉన్నారు.

లాఠీచార్జ్జిని నిరసిస్తూ 'ఖేడ్'లో ఏబీవీపీ ఆందోళన



నారాయణఖేడ్‌లో ఆందోళన చేస్తున్న ఏబీవీపీ విద్యార్థులు

నారాయణఖేడ్: విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్‌ను ముట్టడించేందుకు వెళ్లిన ఏబీవీపీ విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జి చేయడాన్ని నిరసిస్తూ గురువారం నారాయణఖేడ్‌లో కళాశాల తరగతులను బహిష్కరించి విద్యార్థులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు రాజ్‌కుమార్, దశరత్, రాజాసింగ్, సంతోశ్, రవి మాట్లాడుతూ విద్యార్థులకు ఉపకార వేతనాలు విడుదల చేయడం లేదని దీనికి తోడు హాస్టల్‌లో అనేక సమస్యలు నెలకొన్నాయని, అయినప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం కలెక్టరేట్ ముట్టడి చేపడితే పోలీసులు లాఠీచార్జి చేయడం అమానుషం అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో అబ్బాస్, క్రిష్ణ ఉన్నారు.

కల్తీకల్లు విక్రయం కేసులో నిందితుడి అరెస్టు

నారాయణఖేడ్: కల్తీకల్లును విక్రయిస్తున్న కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్ఐ నరేందర్ గురువారం తెలిపారు. నారాయణఖేడ్ మండలం అనంత్‌సాగర్‌లో కల్తీకల్లు విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో గత సంవత్సరం నవంబర్ 23న అప్పటి ఎస్ఐ సందీప్ తన సిబ్బందితో దాడి చేసి కల్లును సీజ్ చేసి పరీక్ష కోసం ల్యాబ్‌కు పంపడం జరిగిందన్నారు. ల్యాబ్‌లో కల్లులో ఆల్‌ప్రొజొలామ్ కలిపినట్లు నిర్ధారణ అయిందన్నారు. అందువల్ల ల్యాబ్ నివేదిక ఆధారంగా కల్తీకల్లును విక్రయించిన అనంతసాగర్‌కు చెందిన సాయాగౌడ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

టీమాస్ ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

నారాయణఖేడ్: ఆదివారం 13న సంగారెడ్డిలో నిర్వహించనున్న టీమాస్ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు చిరంజీవి, లంబాడ పోరాట హక్కుల జిల్లా అధ్యక్షుడు కిషన్‌నాయక్, జేఏసీ తాలుక కన్వీనర్ నరేందర్, కోరారు. గురువారం నారాయణఖేడ్‌లో టీమాస్ ఆవిర్భావ సభ గోడ పత్రికలను విడుదల చేసిన సందర్భంగా మాట్లాడుతూ సామాజిక తెలంగాణ సాధన కోసం ఉద్యమాలు చేసి తెలంగాణను సాధించుకున్నప్పటికీ ప్రస్తుతం ఆంక్షల తెలంగాణ ఏర్పడిందన్నారు. అందువల్ల టీమాస్ ఆవిర్భావ సభను సంగారెడ్డిలోని బాలాజీ గార్డెన్‌లో నిర్వహించనున్నామన్నారు.

విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందుల పంపిణీ

సిర్గాపూర్: నులి పురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పాఠశాలల్లో కార్యక్రమం చేపట్టారు. 1 నుంచి 9 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఈ మాత్రలను పంపిణీ చేసినట్లు కెఆర్‌వీఎం వైద్యాధికారి డాక్టర్ సుశీల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌వో సాహెద్, రాంచందర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జహీరాబాద్ సినిమాలు

మోహన్	ఫిదా
సినీమ్యాక్స్	నేనే రాజు, నేనే మంత్రి
అనురాగ్	జయ జానకి నాయక



అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేస్తున్న గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం నాయకులు

'కల్లుగీత వృత్తికి రక్షణ కల్పించాలి'

జహీరాబాద్: గౌడ కల్లుగీత వృత్తికి రక్షణ కల్పించాలని గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నాటు సారను పూర్తిస్థాయిలో తొలిగించి సారారహిత జిల్లాగా ప్రకటించడం అభినందనీయమన్నారు. కల్తీకల్లు నివారణకు ఈత, తాటి చెట్లు నాటించడం హర్షనీయమన్నారు. ఈత, తాటి చెట్ల పెంపకం కోసం టీసీఎస్‌లకు ఐదు ఎకరాలు, టీఎఫ్‌టీలకు రెండు ఎకరాలను ప్రభుత్వం కొనుగోలు చేసి ఇవ్వాలన్నారు. ఈత మొక్కల పరిరక్షణకు ఒక్కో మొక్కకు 20రూపాయలు ఇవ్వాలన్నారు. టీఎఫ్‌టీ, టీసీఎస్‌లకు వెంటనే లైసెన్సులు ఇవ్వాలని, ప్రభుత్వం గీత వృత్తివారికి రక్షణగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ప్రవీణ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నర్సింలుగౌడ్, సంతోష్ గౌడ్, యాదయ్యగౌడ్, ప్రకాష్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎస్పీఎం ఉద్యోగుల అర్ధనగ్న ప్రదర్శన

జహీరాబాద్: విద్యుత్ శాఖలోని ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల విభాగంలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన పని చేస్తున్న ఉద్యోగులు గురువారం పట్టణంలోని జాతీయ రహదారిపై నినాదాలు చేస్తూ అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు క్రిష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు అశోక్‌లు మాట్లాడుతూ తాము కాంట్రాక్ట్ పాదిపదికన గత 30సంవత్సరాలుగా ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల్లో విధులు నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం తమకు గుర్తించడం లేదన్నారు. నెలకు 8వేలకు మించి వేతనం ఇవ్వడం లేదన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేయడం లేదన్నారు. 30సంవత్సరాల పాటు పని చేస్తున్న తమకు సరైన వేతనం ఇవ్వకపోవడంతో కుటుంబపోషణ భారంగా మారిందన్నారు. న్యాయం జరిగేంత వరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, పాండు, వై.అశోక్, విఠల్, టి.సంతోష్‌పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

రాయికోడ్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ పీఆర్టీయూ ఎనలేని కృషి చేస్తుందని జిల్లా పీఆర్టీయూ అధ్యక్షుడు కె.నర్సింలు అన్నారు. గురువారం మండల కేంద్రమైన రాయికోడ్‌లోని ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన మండల పీఆర్టీయూ కార్యవర్గ ఎన్నిక సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంకోసం నిరంతరంగా కృషి చేయడం జరుగుతుందన్నారు.

'సీపీఎస్ పెన్షన్ విధానం రద్దు చేయాలి'

జహీరాబాద్: సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీపీటీఎఫ్ నాయకులు గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004 నుంచి సీపీఎస్ విధానం అమలులో ఉన్నందున ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఫ్యామిలీ పెన్షన్, గ్రాట్యూటీ కోల్పోతున్నారన్నారు. సీపీఎంఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు జనార్ధన్‌రెడ్డి, నాగన్న, శ్రీనివాస్, నర్సింలు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫారాల పంపిణి

రాయికోడ్: మండల పరిధిలోని ఉల్గేర గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఉపాధ్యాయులు యూనిఫారాలను అందజేశారు. ప్రభుత్వం ద్వారా వచ్చిన యూనిఫారాలను అందజేయడం జరిగిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తట్టు రుబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన

న్యాల్‌కల్: న్యాల్‌కల్ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రశాంతి తట్టు రుబెల్లా వ్యాక్సిన్‌పై ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ నుంచి 9నెలల నుంచి 15సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ వేయించాలన్నారు.

బురదలో నుంచి వెళ్లేదెలా?



బురదగా మారిన రోడ్డుపై నుంచి వస్తున్న వాహనాలు

- **వంతెన కొట్టుకుపోవడంతో తాత్కాలిక దారి**
- **వర్షం పడితే బురదే**

ఝరాసంగం: మండల కేంద్రమైన ఝరాసంగం నుంచి జీర్లపల్లి చెరువు పక్కన నిర్మించిన బ్రిడ్జి గత సంవత్సరం కురిసిన వర్షాలకు పాక్షికంగా కొట్టుకుపోవడంతో ఆ గ్రామానికి వెళ్లడానికి వేసిన తాత్కాలిక రోడ్డు ప్రయాణానికి అనుకూలంగా లేదు. కొద్దిపాటి వర్షం పడితే రోడ్డు మొత్తం చిత్తడిగా మారి అవతలికి దాటేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ప్యాలవరం వాగుపై నిర్మించిన చెరువు దిగువ భాగంలో భారీ వర్షాలు పడితే నీరు ప్రవహిస్తుంది. ఆ నీటిలో నుంచి వాహనాల ద్వారాకాని, కాలినడకన కాని వెళ్లేందుకు అసౌకర్యంగా మారింది. వంతెన ఒక వైపు కొట్టుకుపోవడంతో గత కొన్ని నెలల క్రితం కాంట్రాక్టర్ పనులను ప్రారంభించారు. ఈ పనులు నత్తనడకన కొనసాగడంతో ఈ సంవత్సరం వర్షాకాలం ప్రారంభమైంది. జూన్ మాసంలో వర్షాలు కురియడంతో చెరువు నిండి అలుగుపై నుంచి వరద నీరు ఈ వాగుగుండా ప్రవహిస్తుంది. జీర్లపల్లి గ్రామానికి చేరుకోవాలంటే ఈ వాగును దాటకతప్పదు. జీర్లపల్లి గ్రామస్థులే కాకుండా ఝరాసంగం వైపు నుంచి వివిధ గ్రామాల ప్రజలు మధ్యేమార్గంగా సంగారెడ్డి, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు తమతమ వాహనాలపై వెళ్తుంటారు. ప్రస్తుతం రోడ్డు పరిస్థితి ఇలా మారడంతో ఈ రోడ్డుగుండా వెళ్లడానికి ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో రేగడిమట్టి ఉండడంతో రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలకు బురదమయంగా మారుతోంది. దీంతో వాహనచోదకులు నానాఅవస్థలు పడుతున్నారు.

చిన్న వర్షానికే ఇబ్బంది



చిన్నపాటి వర్షానికే తమ గ్రామానికి వెళ్లాలంటే బురదతో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. చిన్నపాటి వర్షం పడితే తమ గ్రామానికి రాకపోకలు స్తంభిస్తున్నాయి. గత సంవత్సరం భారీవర్షాలు కురియడంతో వంతెన ఒక వైపు పూర్తిగా కొట్టుకుపోయింది. కొట్టుకుపోయిన వంతెన స్థానంలో నూతనంగా వంతెన నిర్మిస్తున్నప్పటికీ తాత్కాలికంగా వేసిన రోడ్డుగుండా వెళ్తున్నాం. ఈ రోడ్డు బురదగా మారడంతో వాహనాలు వాగు దగ్గర ఆపి గ్రామంలోకి వెళ్తున్నాం.

-హనీఫ్, జీర్లపల్లి

నులిపురుగుల నివారణ మాత్రల పంపిణి

జహీరాబాద్: జహీరాబాద్ పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులకు గురువారం నులిపురుగుల నివారణ మాత్రలను అందజేశారు. సంవత్సరం నుంచి 19సంవత్సరాల పిల్లలకు ఈ మాత్రలను అందజేశారు. మండల పరిధిలోని ఖాసీంపూర్‌లోని మూడు అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలో ఏఎన్ఎం అరుణ విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను అందజేశారు. అలాగే మొగుడంపల్లి మండలంలో కూడా విద్యార్థులకు మాత్రలను అందజేశారు.



కోహీర్‌లో విద్యార్థికి నులిపురుగుల నివారణ మాత్రలను వేస్తున్న ఎంఈవో శంకర్

కోహీర్‌లో

కోహీర్: నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రమైన కోహీర్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో 1-19సంవత్సరాల బాలబాలికలకు వైద్య సిబ్బంది నులిపురుగుల నివారణ మాత్రలను అందజేశారు. కోహీర్‌లోని ప్రాథమిక పాఠశాలలో ఎంఈవో విద్యార్థులకు మాత్రలను వేశారు. ఆయా గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులకు కూడా మాత్రలను అందజేశారు.

ఝరాసంగంలో

ఝరాసంగం: మండల కేంద్రమైన ఝరాసంగంలోని కేంద్రీయ విద్యాలయంలో గురువారం నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు అల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీహెచ్‌వో సుదర్శన్ మాట్లాడుతూ 1-19సంవత్సరాల బాలబాలికలకు ఈ మాత్రలను వేయడం జరుగుతుందన్నారు. నులిపురుగులతో పిల్లల్లో పెరుగుదల, విరోచనాలు, కడుపునొప్పి, రక్తహీనత వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రతి పాఠశాలల్లో మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 1-2సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలకు మాత్రలను వేయాలన్నారు. కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

న్యాల్‌కల్‌లో

న్యాల్‌కల్: మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు గురువారం నులిపురుగుల నివారణ మాత్రలను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో వైద్యాధికారిణి ప్రశాంతి, సీహెచ్‌వో మొగులయ్య, సూపర్‌వైజర్ సంతోషి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లకు బయోమెట్రిక్, ఎలక్ట్రానిక్ తూకాల పంపిణి

కోహీర్: మండల కేంద్రమైన కోహీర్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఆయా గ్రామాల రేషన్ డీలర్లకు డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున్ బయోమెట్రిక్ యంత్రాలు, ఎలక్ట్రానిక్ తూకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు అనుకూలంగా ఉండేందుకే వీటిని అందజేయడం జరిగిందన్నారు. తూకంలో తేడాలు నివారించేందుకు, అర్హులైన వారికే రేషన్ సరుకులు అందజేయాలన్న ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం వీటిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. అన్ని రేషన్ దుకాణాల్లో ఇక నుంచి వీటి ద్వారానే రేషన్ సరుకులను తూకం చేసి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు అశోక్, రేషన్ డీలర్లు బాల్‌రాజ్, సమ్మయ్య పాల్గొన్నారు.



రేషన్ డీలర్లకు బయోమెట్రిక్, ఎలక్ట్రానిక్ తూకాలను అందజేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున్

శ్రీకృష్ణ జన్మాష్టమి కరపత్రం విడుదల

ఝరాసంగం: మండల కేంద్రమైన ఝరాసంగంలో గురువారం మండల గొల్లకుర్మ సంఘం యాదవులు శ్రీకృష్ణజన్మాష్టమి ఉత్సవాల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా బీసీ సేన తాలూకా అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన జహీరాబాద్ పట్టణంలో శ్రీకృష్ణజన్మాష్టమి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం 7-30గంటలకు శ్రీకృష్ణుడి పూజా కార్యక్రమం, 10గంటలకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు జగదీశ్వర్, లక్ష్మణ్‌యాదవ్, సుభాష్, బస్వరాజ్, మాణిక్యం, సంగమేశ్వర్, జనార్దన్ పాల్గొన్నారు.

'ప్రభుత్వ ధరలకే ఎరువులను విక్రయించాలి'

రాయికోడ్: ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులను, విత్తనాలు, క్రిమిసంహారక మందులను విక్రయించాలని అందోల్ ఏడీఏ శ్రీలత అన్నారు. గురువారం మండల కేంద్రమైన రాయికోడ్‌లోని పలు ఎరువుల దుకాణాలను ఆమె తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ధరలకే ఎరువుల అమ్మకాలు చేపట్టాలన్నారు. రైతులకు విధిగా బిల్లులతో పాటు వారి సంతకాలను తీసుకోవాలన్నారు. రైతులు వ్యవసాయ అధికారులు సూచనల మేరకే రసాయన, ఎరువుల వాడకం చేపట్టాలన్నారు. రైతులకు వచ్చే సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్లకు కలిపి ఎకరానికి 8వేల రూపాయలు అందజేయడం జరుగుతుందని, వివరాలు ఇవ్వని రైతులకు డబ్బులు అందవన్నారు. 4వ విడత రుణ మాఫీ డబ్బును రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు.

ఇప్పటి నుంచి పశువులకూ ఆధార్ నంబర్లు రానున్నాయి. వాటి అడ్రస్ ఆన్‌లైన్‌లో నమోదుకానున్నాయి. వాటి చెవులకు ఓ ట్యాగ్ ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వం సబ్సిడీ ద్వారా కొనుగోలు చేసిన ప్రతి పశువు పూర్తి సమాచారం ఇక ఒక్క క్లిక్‌తో తెలుసుకోవచ్చు. పశువుల అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకు ఈ ప్రక్రియ ఎంతోగానూ ఉపయోగపడనుంది.




పశువులకూ.. ఆధార్ నంబర్



గోపాలమిత్రలకు ట్యాగ్‌లను అందజేస్తున్న ఉమ్మడి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో రాంజీ

- చెవులకు 12అంకెల నంబర్‌తో పాటు బార్‌కోడ్
- ఆన్‌లైన్‌లో పశువులు, రైతుల వివరాలు
- గోపాలమిత్రలకు ట్యాబ్‌లు పంపిణి • వారి ఆధ్వర్యంలోనే ట్యాగ్‌ల ఏర్పాటు
- మెసేజ్‌ల ద్వారా ఎప్పటికప్పుడు పశుపోషకులకు సంరక్షణ సమాచారం
- జిల్లాలో పూర్తైన శిక్షణ, ట్యాగ్‌ల ఏర్పాటు ప్రక్రియ త్వరలో ప్రారంభం



గజ్వేల్‌అర్బన్: మారుతున్న కాలానుగుణంగా మనుషులకు మాదిరిగానే పశువులకు సైతం ఆధార్‌ను కేటాయించనున్నారు. ఆధార్ సంఖ్యతో పాటు బార్‌కోడ్, యజమాని ఫోన్ నంబర్‌ను ఆన్‌లైన్‌లో అనుసంధానం చేయడం ద్వారా పశువులకు సంబంధించిన సంరక్షణ వివరాలను మెసేజ్‌ల రూపంలో వస్తాయి. స్వయం ఉపాధికిగాను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కోట్లాది రూపాయల బడ్జెట్ కేటాయించాయి. ప్రతి ఏడాది ఆవులు, గేదెలు కొనుగోలు చేసి లబ్ధిదారులకు సబ్సిడీపై ఇస్తున్నారు. వాటిని ఆర్థికాభివృద్ధికి ఉపయోగించకుండా చాలా మంది అమ్ముకుంటున్నారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతుంది. ఆధార్ నంబర్‌తో పాటు బార్‌కోడ్ ట్యాగ్‌లు ఇవ్వడం వలన లబ్ధిదారుడు పాడిపశువులను అమ్ముకునే అవకాశం లేకపోగా పశుసంపద అక్రమ రవాణా నిరోధించడానికి ఇది దోహదపడుతుంది. ప్రతి పాడిపశువు చెవికి 12అంకెలు కలిగిన బార్‌కోడ్‌ను తగిలించనున్నారు. "ఇన్ఫర్మేషన్ నెట్‌వర్క్ ఫర్ ఎనిమల్ ప్రొడక్ట్" కమిటీ పథకం ద్వారా ఈ ప్రక్రియ అమలు చేయబోతున్నారు. దేశంలో గుజరాత్‌తో పాటు మన రాష్ట్రంలోని నల్లగొండ మదర్ డైయిరీ ద్వారా ఈ ప్రక్రియను ఇప్పటికే పూర్తి చేశారు. ఇందుకోసం గ్రామంలో పాడిపశువులకు సంబంధించిన సమాచారం సేకరించి కేంద్రప్రభుత్వ వెబ్‌సైట్‌లో నిక్షిప్తం చేయనున్నారు.

ఆధార్‌తో అనేక ప్రయోజనాలు

పాడిపశువులకు ఆధార్ కేటాయించడం ద్వారా వాటి సమాచారం తెలుసుకునేందుకు అవకాశం ఉంటుంది. కేంద్రప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో 2012పశుగణన గణాంకాల ప్రకారం 3లక్షల 42వేల పశువులున్నాయి. వీటికి ఐనాఫ్ పథకం అమలు తీరు, పశుగణ అభివృద్ధి సంస్థ పర్యవేక్షణలో, గోపాలమిత్రల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతుంది. పశువు వయస్సు, రంగు, ఆరోగ్య పరిస్థితి యజమాని సెల్ నంబర్ తదితర అంశాల సమగ్ర సమాచారం ఆన్‌లైన్‌లో పొందుపర్చగానే సెంట్రల్ సర్వర్ నుంచి బార్‌కోడ్ వస్తుంది. దీని ద్వారా యజమానికి పశువుకు సంబంధించిన సమగ్ర సమాచారం తెలుసుకునేందుకు అవకాశం ఉంటుంది. పశువులకు రోగనిరోధక టీకాలు ఇవ్వాల్సిన సమయం, గర్భస్థ స్థితి, వాటికి ఇస్తున్న పోషకాహార వివరాలు, రైతుల సెల్‌ఫోన్‌కు మెసెజ్‌లు వస్తాయి. కేవలం ఒకసారి అంతకుమించి గర్భం దాల్చిన పశువులకు మాత్రమే ఈ ఆధార్ నెంబర్‌తో కూడిన బార్‌కోడ్ ట్యాగ్‌లను అందజేయనున్నారు.

పశువుల అక్రమ రవాణాకు చెక్

బార్‌కోడింగ్ వేయడం ద్వారా సబ్సిడీ ద్వారా వచ్చే పశువులు పక్కదారి పట్టకుండా అక్రమాలకు చెక్‌పెట్టే అవకాశం ఉంటుంది. పశువులకు అందాల్సిన పోషకాహార వివరాలను ఫోన్ ద్వారా యజమానికి తెలియజేస్తే ఐనాఫ్ పథకంలో ఒకసారి నమోదైన పశువుల వివరాలు చనిపోయే వరకు తెలుసుకునే వీలుంది. అంతేకాకుండా వీధుల్లో సంచరించే ఆవుల సంరక్షణ బాధ్యత కేంద్రప్రభుత్వానిదే. అందులో భాగంగా ఆవులు సంరక్షించేందుకు వీలుగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. అదే విధంగా ఎక్కడైనా ఆవుల అక్రమ రవాణా సాగుతుంటే ఆ సమాచారాన్ని హెల్ప్‌లైన్ నంబర్‌కు అందజేస్తే అధికారులు చర్యలు తీసుకుంటారు.

జిల్లాలో పూర్తైన శిక్షణ

జిల్లాలో ఇప్పటికే 12 అంకెలతో పాటు బార్‌కోడ్ గల ట్యాగ్‌ల ఏర్పాటుకు సంబంధించిన శిక్షణను పశువైద్యాధికారులు, గోపాలమిత్రలకు అందజేశారు. ఉమ్మడి జిల్లాలోని దాదాపు 3లక్షల 42వేల పశువులకు ఈ ట్యాగ్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు శిక్షణను పూర్తిచేసిన అధికారులు త్వరలోనే గోపాలమిత్రలతో పాటు పశువైద్యాధికారులకు ట్యాబ్‌లను అందించనున్నారు. ట్యాబ్‌ల అందజేతతో ఈ ప్రక్రియ మరింత వేగవంతం కానుందని చెప్పవచ్చు.

ఉమ్మడి జిల్లాలో ఈ ప్రక్రియను ప్రారంభించాం

ఉమ్మడి జిల్లాలో ఈ ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించాం. ప్రతి పశువుకు ఆధార్ నంబర్ కేటాయించేందుకు కేంద్రప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పని చేస్తున్నాం. ఉమ్మడి జిల్లాలో కొత్త జిల్లాలకు అనుగుణంగా గోపాలమిత్రలకు ఇప్పటికే శిక్షణను ఇచ్చాం. ప్రక్రియను ప్రస్తుతం మాన్యువల్‌గా చేస్తున్నారు. త్వరలో ట్యాబ్‌లు అందజేసి, ఆన్‌లైన్‌ను వేగవంతం చేస్తాం. ఈ విధానం పూర్తైతే పశుపోషకులకు వైద్యం మరింత చేరువ అవడంతో పాటు పశువుల ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను అందజేయడం సులువు అవుతుంది. మనుషులకు పశువుల ద్వారా వచ్చే వ్యాధులకు సంబంధించి ఏవైనా పశువులు ఉంటే వాటి గుర్తింపుతో పాటు తొలగించేందుకు వీలుగా ఈ ప్రక్రియ దోహదం చేస్తుంది.

- రాంజీ, ఉమ్మడి మెదక్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో

జిమ్మిక్కులు.. చిక్కులు



శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్నా మూఢ నమ్మకాల చీకట్లు తొలగడం లేదు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని బురిడీ బాబాలు పుట్టుకొస్తూనే ఉన్నారు. మంత్రాలు, మాయలతో ఇంకా మభ్యపెడుతూనే ఉన్నారు. వాటిపై అవగాహన లేకుంటే అనర్థాలే అని హెచ్చరిస్తున్నారు పరిశోధకులు. ప్రజల్లో మార్పునకు కృషి చేస్తున్నారు బ్రేక్ త్రూ సైన్స్ సొసైటీ (బీఎస్ఎస్) ప్రతినిధులు. 1991లో కోల్‌కాతా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ సుశీల్‌కుమార్ ముఖర్జీ తన స్నేహితులు ధ్రువ్ ముఖర్జీ, సౌమిత్రి బెనర్జీతో కలిసి బీఎస్ఎస్‌ను స్థాపించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు సంస్థ ఆధ్వర్యంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. నగరంలోనూ కార్యక్రమాలు చేపడుతున్నారు.

సంస్థ లక్ష్యాలు.. ఉద్దేశాలు

గొప్ప శాస్త్రవేత్తల జీవితాలను విద్యార్థులకు, సమాజానికి తెలియజేయడం.. సైన్స్‌లో నైతిక విలువలను కాపాడడం ప్రధాన ఉద్దేశంగా సంస్థ బీఎస్ఎస్ పని చేస్తోంది.

సైన్స్‌ను స్వార్థం, డబ్బు సంపాదన కోసం కాకుండా సమాజం కోసం ఉపయోగించాలనేదే ప్రధాన ధ్యేయం. దేశ వ్యాప్తంగా 23 రాష్ట్రాల్లో 70 వేల మంది వలంటీర్లు ఇందులో ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లో సుమారు 1500 మంది పని చేస్తున్నారు. సైన్స్‌పై సదస్సులు, సమావేశాలు, ప్రదర్శనలు, మూఢ నమ్మకాల గురించి వివరించడం, మిరాకిల్స్‌ను బయటపెట్టడం చేస్తున్నారు.

ఇవి తెలుసుకోండి...

- కాగుతున్న నూనె నుంచి బజ్జీలు తీయడానికి ముందే బురిడీ బాబాలు చేతులకు నూనె రాసుకుంటారు. దీని వల్ల చేతికి వేడి తగలడానికి సమయం పడుతుంది. కాగుతున్న నూనెలో ముంచిన చేయిని క్షణాల్లో బయటికి తీస్తే బొబ్బలు ఏర్పడవు.
- అగ్నిగుండంలో నడిచే ముందు కాళ్లను కడుక్కుంటారు. పాదం కింద పొర మందంగా ఉంటుంది. నిప్పులపై వారు పరుగెత్తుకుంటూ వెళ్తారు. వేడికి పాదానికి ఉన్న తేమ ఆరుతుంది కానీ వారికి ఏమీ కాదు. ఎక్కువ సేపు ఉంటే మాత్రం బొబ్బలు ఏర్పడుతాయి.
- చేతిపై నిప్పును వేసుకునే ముందు నూనె, నీటితో చేతిని తడుపుతారు. చర్మం కాలడానికి 5 నుంచి 6 సెకన్లు పడుతుంది. ఆ సమయంలోపే వారు నిప్పును రాసుకోవడం పూర్తి చేస్తారు.
- పొటాషియం పర్మాంగనేట్‌లో గ్లిజరిన్ వేస్తే మంట పెద్దగా వస్తుంది. ఒక్కసారిగా భగ్గుమంటుంది. మంత్రాల ద్వారా అంత మంట రాదు. కేవలం కెమికల్ రియాక్షన్ వల్ల మాత్రమే మంట వస్తుంది.

బేసిక్స్ సైన్స్‌పై తగ్గుతున్న పరిశోధనలు

ప్రపంచ వ్యాప్తంగా బేసిక్స్ సైన్స్‌పైన పరిశోధనలు తక్కువగా జరుగుతున్నాయి. ఆయా దేశాల ప్రభుత్వాలు ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించడం లేదు. దీంతో కొత్త ఆవిష్కరణలు రావడం లేదు. ఏప్రిల్ 22న ప్రపంచ వ్యాప్తంగా 600 ప్రధాన నగరాల్లో శాస్త్ర పరిశోధనలకు సరిపడా బడ్జెట్ కేటాయించాలని శాస్త్రవేత్తలు భారీ ప్రదర్శనలు నిర్వహించారు. మన దేశంలో బీఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రదర్శనలు జరిగాయి. బేసిక్స్ సైన్స్‌పై పరిశోధనలు లేకపోతే ప్రమాదకర పరిస్థితులు ఏర్పడతాయి.



బీఎస్ఎస్ ప్రదర్శన (ఫైల్)

1931లో సర్ సీవీ రామన్ తర్వాత భారతీయులెవరూ పరిశోధనల్లో నోబెల్ బహుమతిని సాధించలేక పోయారు.

బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి




దేశ బడ్జెట్‌లో విద్యకు 10 శాతం, పరిశోధనలకు జీడీపీలో 3 శాతం కేటాయించాలి. ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఎస్ఈఆర్ లాంటి సంస్థలు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. రాజ్యాంగంలో పొందుపరిచిన 51ఎ (హెచ్)ఆర్టికల్‌ను అమలు చేయాలి. సైన్స్‌కు ప్రాముఖ్యత ఇవ్వాలి. బీఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, ప్రజలకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పిస్తున్నాం.

-గంగాధర్, బీఎస్ఎస్ తెలుగు రాష్ట్రాల కన్వీనర్



నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం కేసీఆర్



పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న కేసీఆర్

జన గోదారి

ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' సభ సక్సెస్

అన్నిదారులూ 'సాగర'ం వైపే.. ఎటూ చూసినా జనమే జనం.. వెరసి గోదారి జనసంద్రంగా మారింది. ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద శంకుస్థాపన చేసిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి రాష్ట్ర నలుమూలల నుంచి టీఆర్ఎస్ శ్రేణులతో పాటు అన్నదాతలు లక్షలాదిగా తరలొచ్చారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. మొత్తమ్మీద సీఎం 'పునరుజ్జీవ' సభ సక్సెస్ కావడంతో టీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంది.

- ఆంధ్రజ్యోతి, నిజామాబాద్



పోచంపాడ్ సభా వేదికపై ప్రజలకు సీఎం అభివాదం





తండ్రి ప్రసంగిస్తుండగా.. ఫొటో తీస్తున్న తనయ, నిజామాబాద్ ఎంపీ కవిత



ఎస్సారెస్పీ వద్ద భారీగా స్తంభించిన ట్రాఫిక్



సభలో కేసీఆర్‌కు ఆత్మీయ సన్మానం





మాట్లాడుతున్న మంత్రులు హరీశ్‌రావు, పోచారం



ఎండవేడిమికి తట్టుకోలేక పేపర్లను అడ్డు పెట్టుకున్న మహిళలు

What is 'BHARAT 22' ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

4. Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

5. Cash Management Bills will have the generic character of which of the following ?
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

6. The Reserve Bank of India, in consultation with the Government of India, has issued eight tranches of Sovereign Gold Bonds for a total value of how much till date?
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

7. It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

8. Which banks names have been excluded from the Second Schedule to the Reserve Bank of India Act, 1934 recently?
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

9. Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

10. Which categories come under 'priority sector' in banks?
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

11. What is 'BHARAT 22' ? Give details ?
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

12. What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

13. During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

14. Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these

15. Government had decided to open six new DRTs at which places ?
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),

BANK PO/ CLERKS EXAM SPECIAL

c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above

16. Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above

17. Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above

18. The term "all-inclusive interest" includes which of the following?
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these

19. What is currency of South African?
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen

20. Banks are allowed, at the time of sanction of project loans, to sanction a 'stand-by credit facility' to fund unforseen project cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these

21. At present in RBI, how many Dy. Governors are working?
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these

22. Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines

23. Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these

24. What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?
a) Environment protection
